Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699

రాజధాని వార్తలు

RAJADHANI VARTALU




అమరావతి సంపుటి (Vol) : 7 సంచిక (Issue): 335 పేజీలు (Pages): 8 వెల: రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)

మంగళవారం, 25 - 8 - 2026


94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com NI No.: APTEL/2019/77985 Postal regd: GTR/114/2025-27 స్థాపితం : 2015

# ఆంధ్రా పాప్ కార్న్, అరకు కాఫీ, కోస్తా కోకో గ్లోబల్ బ్రాండ్లుగా మారాలి

**- దేశీయ రకం హైబ్రీడ్ పాప్ కార్న్ మొక్కజొన్న విత్తనాలు విడుదల - ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్‌తో కలిసి కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు**










**నూజివీడు, (రాజధాని వార్తలు):** మన రాష్ట్రంలోని వ్యవసాయ, ఉద్యాన ఉత్పత్తులను ప్రాసెసింగ్ చేసి విలువ జోడించే ప్రక్రియను చేపడతామని ముఖ్యమంత్రి చంద్రబాబు రైతులకు పిలుపునిచ్చారు. ఫుడ్ ప్రాసెసింగ్ ప్రక్రియ ద్వారా ఉత్పత్తులకు విలువ పెరిగి రైతులకు ప్రయోజనం కలిగి సంపద సృష్టికి ఆస్కారం ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. మన వ్యవసాయ, ఉద్యాన ఉత్పత్తులు అంతర్జాతీయ మార్కెట్లకు ఎగుమతి చేయాలన్నదే కూటమి ప్రభుత్వ ఆలోచన అని సీఎం స్పష్టం చేశారు. ఏలూరు జిల్లా ముసునూరు వద్ద గార్మె పాప్ కార్నికా నాన్ జీఎంఓ హైబ్రీడ్ మెయిజ్ విత్తనాలను ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో కలిసి ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. గార్మె పాప్ కార్నికా సంస్థ ఏర్పాటు చేసి దేశంలోనే అతిపెద్ద జన్యు మార్పిడి కాని ఎక్స్ పాండబుల్ పాప్ కార్న్ ప్రాసెసింగ్ యూనిట్‌ను ఉపరాష్ట్రపతితో కలిసి ఆయన సందర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ... "రైతులపై ఉన్న ప్రేమ, అభిమానంతో ఏలూరు జిల్లాకు వచ్చి రైతులు పండిస్తున్న జన్యుమార్పిడి జరగని మొక్క జొన్న విత్తనాలను ఉపరాష్ట్రపతి ఆవిష్కరించారు. గార్మె పాప్ కార్న్ సంస్థ భారత నేలపైనే దేశీయంగా జన్యుమార్పిడి జరగని విత్తనాలను రైతులతో కలిసి ఉత్పత్తి చేస్తోంది. మన నూజివీడు గడ్డ నుంచే పండే పాప్ కార్న్ మొక్క జొన్న దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాలతో పాటు ఇతర దేశాలకూ ఎగుమతి అవుతుంది. గార్మె పాప్ కార్న్ దేశంలోనే అతిపెద్ద పాప్ కార్న్ ఉత్పత్తి సంస్థగా అవతరించింది. ఈ సంస్థ ప్రతినిధుల్ని అభినందిస్తున్నాను. 17,500 మంది రైతులతో 40 వేల ఎకరాల్లో ఈ నాన్ జీఎంఓ హైబ్రీడ్ మొక్కజొన్న ఉత్పత్తి చేస్తున్నారు. నూజివీడు సమీపంలోని ముసునూరు వద్ద దేశంలోనే అతిపెద్ద పాప్ కార్న్ ప్రాసెసింగ్ ప్లాంట్ ను ఏర్పాటు చేయటం సంతోషదాయకం. దేశవ్యాప్తంగా పాప్ కార్న్ ఉత్పత్తిలో 70 శాతం వాటాను కలిగి ఉన్న గార్మె సంస్థకు అభినందనలు. యాంత్రీకరణ, విత్తనాలు, సాగులో సాంకేతికత, రైతుల నుంచి మొక్క జొన్న కొనుగోలు ఇలా అన్నీ వ్యవస్థీకృతంగా ఉన్నాయి. ఇప్పటి వరకూ మనం కొనుగోలు చేసిన పాప్ కార్న్‌పై పెద్ద ఎత్తున బ్రెజిల్ సహా ఇతర దేశాలకు వెళ్లింది. ఇక నుంచి మన దేశంలోనే ఈ సంపద ఉంటుంది. ఒక్క ఆసియానే కాదు గ్లోబల్ మార్కెట్ కు కూడా మన పాప్ కార్న్ ఎగుమతి కావాలి. ఆంధ్రా పాప్ కార్న్, అరకు కాఫీ తాగేలా రైల్వే స్టేషన్లలోనూ కౌంటర్లు ఏర్పాటు చేసేలా చర్యలు చేపడతాం. కొండవీటి కొయ్య బొమ్మలు లాంటి స్వదేశీ ఉత్పత్తులు ప్రపంచ మార్కెట్లకు వెళ్లాలి. కేంద్రం, రాష్ట్రంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వాలు వ్యవసాయాన్ని ఆర్థిక శక్తిగా, రైతుల్ని ఎంట్రప్రెన్యూర్లుగా చూస్తున్నాం. రైతులు ఉత్పత్తి చేసిన పంటలకు విలువ జోడించి ఎగుమతి చేయాలన్నదే మా లక్ష్యం. పసుపు, మిరప, మొక్క జొన్న, ఆక్వా తదితర ఉత్పత్తులు అంతర్జాతీయ మార్కెట్‌కు చేరాలి. వ్యవసాయ, ఉద్యాన ఉత్పత్తులను ప్రాసెస్ చేసి విలువ జోడించి ఓ మంచి బ్రాండ్‌తో అంతర్జాతీయ మార్కెట్లకు తరలిద్దాం. అప్పుడే విలువ పెరిగి రైతులకు ప్రయోజనం కలుగుతుంది." అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**ప్రాసెసింగ్ పెరిగితేనే ఉత్పత్తులకు విలువ**

"ప్రస్తుతం మన రాష్ట్రంలో ఉత్పత్తి అవుతున్న వాటిలో కేవలం 10 శాతం మాత్రమే ప్రాసెసింగ్ చేయగలుగుతున్నాం. ప్రాసెసింగ్ పెంచితే అధిక సంపదను ఆర్జించే ఆవకాశం ఉంటుంది. ప్రత్యేకించి యువత ఈ రంగంపై దృష్టి పెట్టాలి. ప్రతి కుటుంబంలో ఓ పారిశ్రామికవేత్త రావాలి. మన వద్ద ఉత్పత్తి అయ్యే వాటిని గ్లోబల్ ప్రొడెక్టుగా అభివృద్ధి చేయాలి. ఆహారపు అలవాట్ల అనుగుణంగా పంటలు కూడా మారాలి. నూజివీడు వద్ద ఇప్పుడు పామాయిల్, కోకో ఆక్వా లాంటి వాణిజ్య పంటలు పెరిగాయి. వ్యవసాయంతో పాటు ఉద్యాన పంటల్లో మనం అగ్రగామిగా మారాం. వచ్చే 20-30 ఏళ్లలో ఎలాంటి పంటలు ఉండాలి, ఎలాంటి ఆర్థిక వ్యవస్థ ఉండాలో మనం నిర్దేశించు కుందాం. రాయలసీమను కూడా ఉద్యాన పంటల హబ్‌గా మార్చేలా కార్యాచరణ చేపట్టాం. రూ.1 లక్ష కోట్ల వ్యయంతో ప్రభుత్వ, ప్రైవేటు పెట్టుబడులతో రాయలసీమను అభివృద్ధి చేస్తున్నాం. రూ.35 వేల కోట్లతో 36 సాగు ప్రాజెక్టులను ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేస్తాం. ఈ ఏడాది ఎల్ నినో ప్రభావం ఉన్నా గోదావరి నీటిని కృష్ణా డెల్టాకు తరలించి పంటలను కాపాడాం. చింతలపూడి ప్రాజెక్టును పూర్తి చేస్తే ఈ ప్రాంత భవిష్యత్తు కూడా మారుతుంది. వెలిగొండ ప్రాజెక్టు ను ఈ నెలాఖరులోనే ప్రారంభించి మార్కాపురం, ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాకు నీరు ఇస్తాం. ఎల్ నినో వల్ల నీటి ఎద్దడి తలెత్తే అవకాశం ఉంది. పప్పు ధాన్యాల లాంటి ప్రత్యామ్నాయ పంటలు వేసేలా చర్యలు చేపట్టాం. రైతులు కూడా సహకరించి సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిస్తున్నాను. నీటి భద్రత సాధించి ప్రతి ఎకరాకూ నీరు ఇచ్చేలా చర్యలు చేపడతాం. దేశం అంతా నదుల అనుసంధానం జరిగి నీటి సద్వినియోగం జరగాలన్నది ఎన్డీఏ ప్రభుత్వ ఆలోచన.

గోదావరి- కృష్ణా, తుంగభద్ర, పెన్నా- కావేరీ నదులను అనుసంధానించటం ద్వారా 4 రాష్ట్రాల్లో సమస్య పరిష్కారం అవుతుంది. కష్టకాలంలో అన్ని ప్రాంతాల్లో ఆయకట్టు స్థిరీకరణ, తాగునీరు అందించే అవకాశం ఉంటుంది. గంగా, మహానది, గోదావరి నదుల్ని కూడా అనుసంధానించుకుంటే వేల టీఎంసీల నీటిని సద్వినియోగం చేసుకోగలం. అప్పుడు దేశానికి తిరుగులేదు. నీటి భద్రత సాధిస్తే దేశ అభివృద్ధి అన్ స్టాపబుల్." అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి మంత్రులు నారాలోకేష్, కె. అచ్చెన్నాయుడు, కొలుసు పార్థసారథి తదితరులు హాజరయ్యారు.

## ప్రత్యామ్నాయం చూపే దాకా రాజీవ్ గాంధీ హోల్‌సేల్ వెజిటెబుల్ మార్కెట్‌ను కొనసాగించాలి

**- అధికారులకు రాజీవ్ గాంధీ హోల్‌సేల్ వెజిటేబుల్ మార్కెట్ అసోసియేషన్ నాయకుల వినతి**




**విజయవాడ, (రాజధాని వార్తలు):** ప్రత్యామ్నాయంగా వసతి చూపే దాక రాజీవ్ గాంధీ హోల్ సేల్ వెజిటబుల్ మార్కెట్‌ను అక్కడే ఉన్న ప్రాంతంలో కొనసాగించాలని, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్‌కు, విజయవాడ నగర పాలక సంస్థ అధికారులకు, రైల్వే శాఖ అధికారులకు, ప్రజా ప్రతినిధులకు రాజీవ్ గాంధీ హోల్సేల్ వెజిటబుల్ మార్కెట్ అసోసియేషన్ (స్థాపితం 1983) నాయకులు విజ్ఞప్తి చేశారు. సోమవారం వన్ టౌన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షులు అల్లు మురళీకృష్ణ, కార్యదర్శి వెన్నం రత్నారావు, కోశాధికారి పైడి వెంకటేశ్వరరావు తదితరులు మాట్లాడారు. విజయవాడ నగరపాలక సంస్థ సమీపంలోని రాజీవ్ గాంధీ హోల్‌సేల్ మార్కెట్‌ను రైల్వే శాఖ అధికారులు ఏకపక్షంగా తొలగించడం జరిగిందని, అక్కడ ఉన్న 17 షాపుల వారికి ప్రత్యామ్నయం చూపిన తర్వాతే తరలిస్తామని చెప్పినా హఠాత్తుగా తమ షాపులను రైల్వే అధికారులు పడగొట్టడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ అసోసియేషన్‌కు సంబంధం లేని కొంతమంది హోల్ సేల్ కూరగాయల వ్యాపారులు కృష్ణాజిల్లా పరిధిలోని నున్న ప్రాంతంలో వేరే అసోసియేషన్ పేరుతో మార్కెట్‌ను ఏర్పాటు చేసుకొని, రాజీవ్ గాంధీ కూరగాయల మార్కెట్ మొత్తం అక్కడికి తరలిపోయినట్లు దురుద్దేశంతో ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. బాగా డబ్బున్న వ్యాపారులు కొంతమంది డబ్బున్న బయట వ్యక్తులను కలుపుకొని నున్న ప్రాంతంలో సొంతంగా పెట్టుబడి దారి విధానంలో మార్కెట్ ను ఏర్పాటు చేసుకున్నారన్నారు. నున్న ప్రాంతంలో ఏర్పాటు చేసినట్లు చెబుతున్న మార్కెట్లో సామాన్య హోల్ సేల్ వ్యాపారులకు స్థానం లేకుండా పోయిందని, ఒక్కో షాప్‌నకు 70, 80 లక్షల రూపాయల చెల్లించాల్సి రావడం తమ వంటి సామాన్య వ్యాపారులకు సాధ్యం కాదని ఆవేదన వ్యక్తం చేశారు. విజయవాడ నగరంలోని మార్కెట్ నుంచి నున్న ప్రాంతంలో ఏర్పాటు చేసిన మార్కెట్ 16 కిలోమీటర్ల దూరంలో ఉందని, ఇది సామాన్య వ్యాపారులకు అందుబాటులో లేకుండా పోయిందని వారు వివరించారు. విజయవాడ నగరానికి గుండెకాయ వంటి రాజీవ్ గాంధీ హోల్ సేల్ మార్కెట్ విజయవాడ నగర ప్రజలకు, అలాగే ఎన్టీఆర్ జిల్లా వాసులకు అందుబాటులో ఉంటుందని వారు వివరించారు. ప్రస్తుతం విజయవాడ నగరానికి హోల్సేల్ కూరగాయలు మార్కెట్ లేకుండా పోయే పరిస్థితి ఏర్పడిందని వాపోయారు. నున్న ప్రాంతం మార్కెట్ కృష్ణాజిల్లా పరిధిలో ఉందని పేర్కొన్నారు. నున్న ప్రాంతంలో మార్కెట్ ఏర్పాటు చేసుకున్న వ్యాపారుల్లో అనేకులు కార్పొరేషన్‌కి లక్షలాది రూపాయలు అద్దెలను చెల్లించకుండానే వెళ్లిపోవడం జరిగిందన్నారు. దశాబ్దాల తరబడి నగరపాల సంస్థ ప్రక్కనే ఉన్న స్థలంలో వ్యాపారాలు చేసుకుంటున్న తమకు న్యాయం చేయాలనీ ప్రజా ప్రతినిధులకు, అధికార యంత్రాంగానికి వారు విజ్ఞప్తి చేశారు. ఎన్నో ఏళ్ల నుంచి నగరపాలక సంస్థకు, ప్రభుత్వానికి అద్దెలు,పన్నులు చెల్లిస్తున్న తమకు న్యాయం చేయాలని వారు కోరారు. తమ 17 మంది వ్యాపారులకు సంబంధించి విజయవాడ నగరపాలక సంస్థ వారు ఆర్ సి ఎన్1-120621/2023 ద్వారా ఇచ్చిన ఎండార్స్మెంట్ ప్రకారం అధికారులు 17 మంది వ్యాపారులకు కేటాయిస్తామని ప్రతిపాదించిన విద్యాధరపురం ఆర్ఎస్ నెంబర్ 132/బి వద్ద ప్రతిపాదించిన 1915.17 చదరపు గజాల ప్రత్యామ్నాయ స్థలాన్ని వెంటనే అభివృద్ధి చేసి తమకు కేటాయించాలని వారు కోరారు. అప్పటివరకు తమను ప్రస్తుతం ఉన్న రాజీవ్ గాంధీ హోల్సేల్ మార్కెట్ ప్రాంతంలోనే వ్యాపారాలు చేసుకొనివ్వాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో అసోసియేషన్ సహాయ కార్యదర్శి పప్పుల శేషు, సంఘం నాయకులు ఆలమూరి పవన్, రౌతు తారక్, దాడి అరుణ్, జి.రమేష్, సుంకర శివాజీ, వెన్నం వెంకట రామ కృష్ణ తదితర సభ్యులు పాల్గొన్నారు.

## ఏపీ గ్రామాల్లో మైనింగ్ మాఫియా అరాచకాలు

**- రాయల్టీ పేరుతో రైతుల నుంచి అక్రమ వసూళ్లు, ఫేక్ క్యూఆర్ పర్మిట్ల కుంభకోణం**




**విజయవాడ, (రాజధాని వార్తలు):** ఆంధ్రప్రదేశ్‌లో రాయల్టీ వసూళ్ల ప్రైవేటీకరణ పేరుతో జరుగుతున్న నిలువు దోపిడీ, గ్రామగ్రామానికి విస్తరించిన మైనింగ్ మాఫియా అరాచకాలను తీవ్రంగా ఖండిస్తూ సెంటర్ ఫర్ లిబర్టీ ప్రతినిధులు ఏ.బి.వెంకటేశ్వర రావు, నల్లమోతు చక్రవర్తి, అజయ్ మళ్ళా రెడ్డి, ఎదురూరి శ్రీనివాస్ రెడ్డి నేడు 24/08/2026, సంయుక్త విలేకరుల సమావేశం నిర్వహించారు. రాయల్టీ వసూళ్ల కాంట్రాక్టు దక్కించుకున్న ప్రైవేట్ ఏజెన్సీలు (ముఖ్యంగా M/s AMR ఇండియా లిమిటెడ్) అడ్డగోలుగా బౌన్సర్లను మోహరించి, గ్రామాల్లో అనధికారిక చెక్ పోస్టులు ఏర్పాటు చేసి రైతులు, సామాన్యులను భయాందోళనలకు గురిచేస్తున్నాయని వక్తలు ఆధారాలతో సహా వివరించారు.

1. రైతులు, గ్రామీణులపై సాగుతున్న దోపిడీ

రైతులపై జులుం: రాయల్టీ అనేది వాణిజ్యపరమైన క్వారీ లీజులకు మాత్రమే వర్తిస్తుంది. కానీ, రైతులు తమ సొంత పొలాల్లో మెరక నుంచి పల్లానికి మట్టిని తోలుకున్నా, ఇళ్ల మరమ్మతుల కోసం మట్టిని తరలించుకున్నా... ప్రైవేట్ ఏజెన్సీ బౌన్సర్లు ట్రాక్టర్లను అడ్డుకుని డబ్బులు వసూలు చేస్తున్నారు. ఇది మైనింగ్ రూల్స్ 10-సి కి పూర్తిగా విరుద్ధం.

ఫినిష్డ్ గూడ్స్‌పై అక్రమ వసూళ్లు: మైనింగ్ చట్టాలకు విరుద్ధంగా, ఫ్యాక్టరీల నుంచి వస్తున్న ఫినిష్డ్ ప్రొడక్ట్స్ (ఉదాహరణకు గ్రానైట్ టైల్స్) వాహనాలను కూడా రోడ్లపై అడ్డగించి దౌర్జన్యంగా డబ్బులు లాగుతున్నారు.

అధికారుల నిర్లక్ష్యం:

ఈ దౌర్జన్యాలపై రైతులు, వాహనదారులు పోలీసులకు, రెవెన్యూ అధికారులకు ఎన్ని ఫిర్యాదులు చేసినా ప్రభుత్వ యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోంది.

2. వందల కోట్ల కుంభకోణం - సమాంతర క్యూఆర్ సిస్టమ్

ప్రభుత్వ పోర్టల్‌కు గండి: ప్రభుత్వ అధికారిక 'OMEPS' పోర్టల్ ద్వారా కాకుండా, ఈ ప్రైవేట్ కాంట్రాక్టర్లు ఒక సమాంతర ప్రైవేట్ సాఫ్ట్‌వేర్‌ను సృష్టించి అనధికారికంగా "VSKP/VSP" సిరీస్‌లో ఫేక్ క్యూఆర్ కాగితపు స్లిప్పులు ఇస్తూ డబ్బులు వసూలు చేస్తున్నారు. ఈ ప్రెస్ నోట్‌కి జతచేసిన అనకాపల్లి మైనింగ్ డిపార్ట్‌మెంట్ తనిఖీ రిపోర్ట్ ఈ విషయాన్ని బట్టబయలు చేసింది.

భారీ పన్ను ఎగవేత: ప్రజల నుంచి అక్రమంగా వసూలు చేసిన నగదును ప్రభుత్వానికి కట్టకుండా నేరుగా తమ జేబుల్లో వేసుకుంటూ భారీ ఎత్తున ఖజానాకు గండి కొడుతున్నారు.

ప్రభుత్వం ముందుంచుతున్న మా ప్రధాన డిమాండ్లు:

తక్షణ అరెస్టులు: గ్రామాల్లోకి చొరబడి రైతులను, సామాన్యులను బెదిరించి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ప్రైవేట్ కాంట్రాక్టర్ ప్రతినిధులు, బౌన్సర్లను వెంటనే అరెస్టు చేయాలి.

అక్రమ చెక్‌పోస్టుల తొలగింపు: రోడ్లపై ప్రైవేట్ వ్యక్తులు ఏర్పాటు చేసిన అనధికారిక చెక్‌పోస్టులను తక్షణమే తొలగించాలి. తనిఖీలు కేవలం అధికారిక క్వారీల వద్ద మాత్రమే జరగాలి.

కాంట్రాక్ట్ రద్దు & విచారణ:

అక్రమాలకు పాల్పడుతున్న ఏజెన్సీ కాంట్రాక్టును వెంటనే రద్దు చేసి, ఈ భారీ కుంభకోణంపై ఉన్నతస్థాయి విచారణ జరిపించాలి.

ప్రజలకు మేమిస్తున్న సందేశం / పిలుపు:

AMR కు రోడ్డు మీద డబ్బు వసూలు చేసే అధికారం లేనే లేదు, క్యాష్ వసూలు చేసే అధికారం అసలే లేదు. లైసెన్స్ ఉన్న మైన్ నుంచి బయటకు వచ్చే వాహనాలు తప్ప ఎవరినీ ఆపే అధికారం లేదు. ఈ గూండాల నుంచి మిమ్మల్ని మీరు రక్షించుకునే హక్కు మీకు ఉంది. గూండాలు చెరువులో, పొలంలో నుంచి వచ్చే మట్టి ట్రాక్టర్లు ఆపితే పక్కకు తోసేసి ముందు కెళ్ళిపోండి. అవసరం, వీలు ఉంటే తోటి గ్రామస్థుల సహాయం తీసుకోండి. వాళ్లకు కూడా మిమ్మల్ని రక్షించే హక్కు ఉంది. ఇంకా ఎక్కువ చేస్తే ఆ గూండాలను అదుపులోకి తీసుకొని వెంటనే పోలీస్ స్టేషన్‌లో అప్పగించండి. ఇవేవీ పనిచేయని పక్షంలో మాకు ఫోన్ చెయ్యండి. మేము వస్తాం, మీకు అండగా నిలబడతాం. హెల్ప్‌లైన్ నంబర్: 99595-03355.

# సంపాదకీయం

## ఇప్పటికీ అంతే కొత్త పాళీ!

తాపీ ధర్మారావు తన జీవితంలో ఒక మూడేళ్లపాటు ఒక్క ముక్క రాయలేదు. ఆ కాలం గురించి ఆయన ఇలా రాసారు: "...పూర్వపు రీతినే వ్రాసివేద్దామంటే, నా హృదయంలో కలిగిన మార్పు దానికి ఒప్పుకునేది కాదు. అందుచేత మౌనం కలిగింది నా కలానికి. దీనివల్ల స్నేహితులయిన పత్రికా సంపాదకులకి నాపై కోపం కూడా కలిగింది ఏమి చేయను? నాపై నాకే కోపం కలిగినపుడు ఇతరులకి కలగదా!..." 1933 నుంచి 1936 మధ్య ఆ మూడేళ్ల కాలంలోనూ చేసినదేమిటో కూడా ఆయన రాసుకున్నారు: "మూడు సంవత్సరాలు-వెయ్యిరోజులు దాటిపోయాయి. ఒక్క ముక్క అయినా వ్రాయలేదు... ప్రచురించడం అంతకన్నా లేదు. నిజమే, కాని, చదివినది మాత్రం చాలా ఉంది. దగ్గరదగ్గర 40, 50 వేల పేజీల సారస్వతం చదవగలిగాను. సారస్వతం అంటే ఎలాంటి సారస్వతం? ...దేశదేశాలలోనూ, ఖండఖండాలలోనూ ప్రఖ్యాతి పొందిన గ్రంథాలు. వందలకొద్ది ఇతర భాషలలోకి తర్జుమా అయిన గ్రంథాలు, అన్ని జాతులవాళ్ల పొగడ్తల్నీ, లక్షలకొద్దీ బహుమానాన్నీ పొందిన గ్రంథాలు. ప్రపంచంలోని జనులనీ, వాళ్ల అభిప్రాయాలనీ ఒక్కసారి మార్చివేసిన గ్రంథాలు. రషియా, జర్మనీ, నార్వే, స్వీడను, ఫ్రాన్సు, ఇంగ్లండు, అమెరికా... ఈ దేశాలలో మిక్కిలి ఉత్తమమైన గ్రంథాలు. ఈ గ్రంథాలు కరువుదీర చదివాను. నా స్వభావాన్నిబట్టి చదివిన వాటిని గురించి విమర్శించుకున్నాను. ఆలోచించుకున్నాను. తరువాత ఆయా దేశాల్లో ఆ గ్రంథాలను గురించి విమర్శనలు చూశాను. నోబెల్ మొదలైన గొప్ప గొప్ప బహుమానాలు ఈ గ్రంథాలకెందుకిచ్చారో తెలుసుకున్నాను. దీని అంతటివల్ల నా అభిప్రాయాలు చాలా ఎక్కువగా మారిపోయాయి. మారక తప్పదు ఆ గ్రంథాలని చూచిన తర్వాత." ఈ మాటలన్నీ తాపీ ధర్మారావు పుస్తకం 'కొత్తపాళీ'లోని తొలి పేరాలు. రాయకుండా గడిపిన మూడేళ్ల తర్వాత గూడవల్లి రామబ్రహ్మం నడిపిన 'ప్రజామిత్ర' పత్రికలో 1936 సంక్రాంతి సంచిక నుంచి ధారావాహికంగా ప్రచురింపబడిన ధర్మారావు వ్యాసాలే 'కొత్తపాళీ' సంపుటి. అప్పటికి ధర్మారావు వయసు నలభైకు మించలేదు. ఆయన్ను వ్యావహారిక భాషా వైతాళికుడిగా మనం కొనియాడుతాం. ఘనమైన పత్రికా సంపాదకుడిగా గౌరవిస్తాం, తెలుగు సినిమాలకు చక్కని భాషను, స్క్రీన్ ప్లే విధానాన్ని ఇచ్చిన దార్శనికుడిగా కీర్తిస్తాం. అయితే తెలుగు సాహిత్య విమర్శకుడిగానూ ఆయన పేరు గట్టిగా చెప్పాల్సిన అవసరం ఉంది. ఇటీవల మళ్ళీ వారి రచనలు 'ఇనుప కచ్చడాలు', 'దేవాల యాలపై బూతు బొమ్మలు', 'సాహిత్య మొర్మరాలు', 'పాత పాళీ', 'కొత్తపాళీ' పుస్తకాలను జాగ్రత్తగా చదివాను. సాహిత్య విమర్శను కూడా బొరుగులు తిన్నంత సులువుగా అందివ్వగలిగిన ప్రతిభాశాలి తాపీ. 'కొత్తపాళీ' గురించి చాలామంది రాశారు, శ్లాఘించారు, తాపీవారికి పర్యాయపదంగా వాడారు. అయినా ఇప్పటికీ తెలుగు పాఠకులు 'కొత్తపాళీ'ని కొత్తగా, సమగ్రంగా, సవ్యంగా చూడాల్సి ఉందనే అనిపిస్తోంది. నిజానికి తాపీధర్మారావు 'కొత్తపాళీ' ద్వారా సాహిత్యరచనకు ఒక సిలబస్ రూపొందించారు. ఏది సాహిత్యం? ఎవరి కోసం ఆ సాహిత్యం? దాని ఉద్దేశ్యం ఏమిటి? ఎలా రాయాలి? అలానే ఎందుకు రాయాలి? అనే విషయాల పట్ల సమగ్రమైన అవగాహన కలిగిస్తారు. అలాగే కవి లేదా రచయిత నిల్చున్న కాలానికీ, సమయానికీ గతాన్నీ, గత సాహిత్యాన్ని ఎలా చూడాలి? ఏమి స్వీకరించాలి? అలాగే భవిష్యత్తులో బాధ్యత ఏమిటి? అని కూడా చాలా సులువుగా బోధపడేట్టు విశ్లేషిస్తారు. సాహిత్య విమర్శకుడిగా ధర్మారావులో పాండిత్యం, విశ్లేషణ, ఓపిక విశేషంగా ఉన్నాయి. అంతకుమించి వారి విమర్శలో మనం చూడాల్సినవి మరిన్ని ఉన్నాయి: అ) సాహిత్య విమర్శను రీడబుల్‌గా రాయడమూ, ఆ) హాస్యాన్ని, వ్యంగ్యాన్ని, వెటకారాన్ని పుష్కలంగా వాడటమూ, ఇ) ఎటువంటి ద్వేషం లేకుండా సహనం, సమన్వయంతో కూడిన దృష్టితో సాహిత్య పరిశీలన చేయడమూ, ఈ) హేతుబద్ధంగా ఏది ప్రయోజనకరమో, కాదో అని విశ్లేషించి చూపడమూ, ఉ) తెలుగునూ, తెలుగు సాహిత్యాన్ని నెత్తిన పెట్టుకు అవి మరింత ఉజ్జ్వలంగా ఉండాలనడమూ వెరసి నవనవోన్మేషంగా తెలుగు సాహిత్య విమర్శకు కొత్తచూపు ఇవ్వడమూ. ఈ వ్యాసాలను 1955లో పుస్తకంగా వెలువరిస్తూ ఇలా అన్నారు: "...నాకు సంస్కృతం మీద ద్వేషమని కొందరయ్యలంటూంటారు. కాదు: నాకు కావాలి సంస్కృతం, కొద్దో గొప్పో ఇప్పటికీ చదువుకుంటుంటాను. అది గొప్ప రత్నాల గని. నిజమే. ఇష్టమున్నవాళ్ళు సంస్కృతం చదవవలసిందే, దానిలో ఉన్న విజ్ఞానం తెలుసుకోవలసిందే, ఆ విజ్ఞానాన్ని తెలుగులోనికి తీసుకురావలసిందే. అది కూడదనను. అనవసరంగా ఆ భాషను దిగుమతి చేయకండంటాను. తెలుగుతనం నిలుపమంటాను. అంతే..." అలాగే కొత్తపాళీ చివరి వ్యాసం చివరలో ఇలా అంటారు: "...సాహిత్యాన్ని పట్టి ఆ జాతి వారి విజ్ఞానము, జీవన విధానము, ఆచారాలు, సంస్కృతి తెలుసుకోవడానికి వీలుండాలి. సాహిత్యంలో జాతి కనబడాలి. జాతికి సాహిత్యం అద్దంలాగుండాలి." "తెలుగు కవి, తెలుగు రచయిత, తెలుగు ప్రజల జీవితంలో ఉండి వ్రాయాలి... తెలుగు సంస్కృతీ, తెలుగు గడ్డా, యుగయుగాల నుంచి వచ్చిన తెలుగు విజ్ఞానమూ తనకిచ్చిన శక్తీ, అతను తెలుగు ప్రజకి ఋణపడి ఉన్నాడు. ఆ ఋణం తీర్చాలి; తన ఇష్టం వచ్చినట్టు వినియోగించుకోకూడదు. మళ్ళీ తెలుగువాళ్ళకు తాను కొంత చెల్లించాలి," అని కూడా చెప్తారు తాతాజీ.

# ఓడలరేవు బీవీసీలో ఘనంగా అచీవర్స్, గ్రాడ్యుయేషన్ డే

## - 670 మంది బీటెక్, 26 మంది విద్యార్థులకు ఎంటెక్ డిగ్రీలు ప్రధానోత్సవం

## - సమాజ అభ్యున్నతికి ఇంజనీర్లు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించాలి






**అల్లవరం, (రాజధాని వార్తలు):** ఓడల రేవు బోనం వెంకట చలమయ్య ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం అచీవర్స్' డే, గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు.670 బి.టెక్ డిగ్రీలు,26 ఎం.టెక్. డిగ్రీలను విద్యార్థులకు ప్రదానం చేశారు. కళాశాలలో చదివి వివిధ ప్రతిష్ఠాత్మక కంపెనీలలో ప్లేస్‌మెంట్లు పొందిన 530 మంది అభ్యర్థులను ఈ సందర్భంగా సత్కరించారు. అచీవర్స్ డే ముఖ్య అతిథి వర్చుస కంపెనీకి చెందిన డి.అభిషేక్, (క్యాంపస్ లీడ్ ఇండియా) మాట్లాడుతూ గ్రామీణ మరియు మారుమూల ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్యను అందించడం ద్వారా ఓడలరేవు బోనం వెంకట చలమయ్య ఇంజినీరింగ్ కళాశాల దేశానికి సేవ చేస్తోందని తన అభిప్రా యాన్ని వ్యక్తం చేశారు. ఐఐఐసి ఆఫీసర్ డా.కె.రాజశేఖర్ తన ప్రసంగంలో సాంకేతిక అంశాలలో వివిధ శిక్షణా కార్యక్రమాలు, సెమినార్లు, వర్క్ షాప్‌లు, హ్యాకథాన్‌లు నిర్వహించడం ద్వారా బహుళ జాతి కంపెనీలతో మెమోరండం ఆఫ్ అండర్ స్టాండింగ్ ద్వారా 531 బి.టెక్. విద్యార్థులకు ప్లేస్‌మెంట్లు సాధించామని అత్యధికంగా సంవత్స రానికి 10 లక్షల రూపాయల ప్యాకేజీలను సాధించామని తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో డిగ్రీ ఉద్యోగాలు సాధించిన విద్యార్థినీ విద్యారులకు బివిసి విద్యా సంస్థల అధినేత బోనం కనకయ్య అభినం దనలు తెలియజేస్తూ వారు జీవితంలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. చైర్‌పర్సన్ డా.బోనం కనక దుర్గ తన ప్రసంగంలో అచీవర్స్‌ను అభినందిస్తూ ఉద్యోగం పొందడం మాత్రమే సాధన కాదని వారి ప్రతిభతో సమాజ శ్రేయస్సుకు తోడ్పడాలని సూచించారు. ప్రిన్సిపాల్, డా. జి.వి.ఎన్.ఎస్. ఆర్.రత్నాకరరావు మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృదే ప్రధాన లక్ష్యమన్నారు. తమ సాంకేతిక పరిజ్ఞానాన్ని నవీకరించుకుంటూ ప్రస్తుత కాల అవసరాలకు అనుగుణంగా తమను తాము మలుచుకునే వారికే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఆయన విద్యార్థులకు సూచించారు. గ్రాడ్యుయేషన్ డే ముఖ్య అతిథి డీన్ (ఫ్యాకల్టీ అఫైర్స్, రీసెర్చ్ అండ్ కన్సల్టెన్సీ) ప్రొఫెసర్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ మెకానికల్ ఇంజినీరింగ్, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్రప్రదేశ్ ప్రొఫెసర్ జి.రవి కిరణ్ శాస్త్రి తన సందేశంలో డిగ్రీ పొందిన విద్యార్థులను అభినందించి సమాజ అభ్యున్నతికి తమ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలని సూచించారు. కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డా.ఎన్.ఎస్.ఎన్. లక్ష్మీపతి రాజు మాట్లాడుతూ ఈ గ్రాడ్యుయేషన్ డేలో 2022-26 బ్యాచ్‌కు చెందిన 670 బి.టెక్. డిగ్రీలు, 26 ఎం.టెక్. డిగ్రీలను ప్రదానం చేస్తున్నామని, మొత్తం 94 ఉత్తీర్ణత శాతాన్ని సాధించామని తెలిపారు. డా.ఎ.ప్రవీణ్, వైస్-ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో 1997లో మొదటి ఇంజి నీరింగ్ కళాశాలగా దివంగత బోనం వెంకట చల మయ్య నిబద్ధత, ఆదర్శాలతో బివిసి ఇంజినీరింగ్ కాలేజ్ స్థాపించబడిందని స్థానిక మరియు దూర ప్రాంతాల విద్యార్థులకు అత్యుత్తమ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిస్తూ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎ.వై.ఆర్.వి. ప్రసాద్, ఏ.ఓ, మేనేజ్మెంట్ సభ్యులు బోనం కృష్ణ, బి వి సి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ రాజమండ్రి ప్రిన్సిపాల్ టీవీ జనార్ధనరావు, కళాశాల అన్ని విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

# ఘనంగా కరపలో చిరంజీవి 71వ జన్మదిన వేడుకలు





**కరప, (రాజధాని వార్తలు):** కాకినాడ రూరల్ నియోజకవర్గం మండల కేంద్రం కరప దుర్గా దేవి ఆలయ ఆవరణలో కరప మండల చిరంజీవి యువసేన ఆధ్వర్యంలో కుల మతాలకు పార్టీలకు అతీతంగా, మెగాస్టార్ చిరంజీవి 71వ జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. మాజీ సర్పంచ్ పోలిశెట్టి తాతీలు, డాక్టర్ బోండా సూర్యరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో అభిమానులు బాణాసంచా కాల్చి, కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వికలాం గులకు, పారిశుద్ధ్య కార్మికులకు నిత్యావసర వస్తువులను పంపిణీ చేసి చిరంజీవిపై తమ అభిమానాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో డాక్టర్ బోండా సూర్యరావు మాట్లాడుతూ.. చిరంజీవి ఆపదలో ఉన్న లక్షలాది మందికి ఆపద్బాంధవుడిగా నిలిచారని అన్నారు. 'పునాదిరాళ్లు' చిత్రంతో సినీ ప్రయాణానికి పునాది వేసుకున్న చిరంజీవి స్వయంకృషి, కష్టంతో అగ్ర కథానాయకుడిగా ఎదిగి ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని తెలిపారు. 1955 ఆగస్టు 22న జన్మించిన చిరంజీవి దాదాపు ఐదు దశాబ్దాలుగా సినీ రంగంలో తనదైన శైలితో ప్రేక్షకులను అలరిస్తున్నారని, నటనతో పాటు అద్భుతమైన నృత్య ప్రదర్శనలతో ప్రత్యేక గుర్తింపు పొందారని అన్నారు. 2024లో సినీ రంగంలో అత్యధికంగా నటించిన నటుడు-డ్యాన్సర్‌గా గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించారని, పద్మభూ షణ్, పద్మవిభూషణ్ వంటి ప్రతిష్ఠాత్మక పురస్కారాలు అందుకున్నారని పేర్కొన్నారు. చిరంజీవి జన్మదినాన్ని పురస్కరించుకుని తెలుగు రాష్ట్రాలతో పాటు దేశ, విదేశాల్లోని మెగా అభిమానులు సేవా కార్యక్ర మాలు, రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. చిరంజీవి నటిస్తున్న బాబీ కొల్లి దర్శకత్వంలోని తదుపరి చిత్రానికి 'కాకా' అనే టైటిల్, గ్లింప్స్ విడుదల కావడం అభిమానుల్లో మరింత ఉత్సాహాన్ని నింపిందన్నారు. మాజీ సర్పంచ్ పోలిశెట్టి తాతీలు మాట్లాడుతూ చిరంజీవి స్ఫూర్తితో 1989లో తొలిసారిగా రక్తదానం ప్రారంభించానని, ఇప్పటివరకు 94వ సారి రక్తదానం చేసినట్లు తెలిపారు. తన స్నేహితులతో కలిసి సుమారు 780 మందికి రక్తదానం చేయడం జరిగిందన్నారు. చిరంజీవిని ఆదర్శంగా తీసుకుని సేవా కార్యక్రమాలు నిర్వహించడం తనకు ఎంతో ఆనందంగా ఉందని, ఆయన స్ఫూర్తితో ప్రజాసేవలో మరింత ముందుకు సాగుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కరప మండల చిరంజీవి యువసేన ప్రతినిధులు, మెగా అభిమానులు, పారిశుద్ధ్య కార్మికులు, వికలాంగులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సుదూర ప్రాంతాలలో గాలించాలి

## - అండమాన్ నికోబార్, శ్రీలంక తీరాల వైపుకు గాలించాలి

## - వెంటనే స్పందించటంలో మత్స్య శాఖ అధికారుల నిర్లక్ష్యం





**అల్లవరం, (రాజధాని వార్తలు):** సము ద్రంలో వేటకు వెళ్లి ఆచూకీ లేకుండా పోయిన మత్స్యకారుల కుటుంబాలతో మాట్లాడినందుకు రాష్ట్ర మత్స్య శాఖ మంత్రి కే.అచ్చం నాయుడు ఓడలరేవులో పర్యటించి నావి, కోస్ట్ గార్డ్, మెరైన్ దళాలు సముద్రంలో తీవ్రంగా గాలిస్తున్నాయని చెప్పి వెళ్లారని కానీ ఇప్పటివరకు ఎటువంటి ప్రయోజనం లేదని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. సముద్రంలో వేటకు వెళ్లి ఆచూకీ తెలియని మత్స్యకారుల కుటుంబాలతో ఓడలరేవులో శనివారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ఆయన మాట్లాడి ధైర్యం చెప్పారు. సముద్రంలో వీచే గాలులకు బోటు అండమాన్ నికోబార్, శ్రీలంక దిశగా వెళ్లే అవకాశం ఉందని ఆయా ప్రాంతాలలో రిస్క్యూ ఆపరేషన్ చేపట్టి గుర్తించాలని అన్నారు. ట్రాన్స్పాండర్ ఉండి ఉంటే బోటును గుర్తించటం సులువ వేయదని సుమారు 1900కు పైగా బోటులకు ట్రాన్స్పాండర్లు అమర్చాల్సి ఉండగా మత్స్యశాఖ అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుంది అన్నారు. మంత్రి అచ్చం నాయుడు పరామ ర్శించి వెళ్లిపోయారని కానీ సముద్రంలో ఆచూకీ లేని మత్స్యకారుల కుటుంబాలకు ఆర్థిక పరిహారం ప్రకటించాలని జగ్గిరెడ్డి డిమాండ్ చేశారు. మాజీ ఎంపీ అనురాధ మాట్లాడుతూ సముద్రంలో చమురు కంపెనీలు ఉండగా ఆచూకీ లభ్యం కానీ బోటును గాలించేందుకు ఆయా చమురు కంపెనీలకు సమాచారం ఇచ్చి వాటిని వినియోగించుకోవడంలో మత్స్యశాఖ అధికారులు విఫలమయ్యారని అన్నారు. వేటకు వెళ్లిన మత్సకారుల కుటుంబాలు ధైర్యంగా ఉండాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున గల్లంతైన మత్స్యకారుల కుటుం బాలకు నిత్యావసర సరుకులను అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు బొమ్మి ఇజ్రాయిల్, కుడుపూడి సూర్యనారాయణ గన్నవరపు శ్రీను, వంటెద్దు వెంకన్ననాయుడు, చెల్లుబోయిన శ్రీను, కట్టకంశెట్టి ఆదిత్య, గొవ్వాల రాజేష్, దొమ్మేటి రాము, ఇళ్ల శేషా రావు, కొనుకు బాపూజీ, బర్రె సీతా రత్నం, కల్వకోనుల ఉమ, కె టి వర్మ, మల్లాడి ఉమామహేశ్వరరావు, మధుర శేఖర్,సత్యం కాపు, అంబికా శ్రీను, కొనుకు బాబూరావు, మల్లాడి రాధకృష్ణ, అవనిగడ్డ శేషగిరిరావు, వైయస్ఆర్సీపీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# శృంగార వల్లభునికి భారీగా భక్తులు

## - రూ. 2.11 లక్షలు ఆదాయం



**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** పెద్దాపురం మండలం తొలి తిరుపతి క్షేత్రంలో శృంగార వల్లభ స్వామి దర్శనాలకు శనివారం భక్తులు పోటెత్తారు. ఈవో వడ్డీ శ్రీనివాసరావు, చైర్మన్ మొయిళ్ళ సంధ్యా కృష్ణమూర్తి ఆధ్వర్యంలో అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి నారాయణ ఆచార్యులు, రవి ఆచార్యులు శ్రీ భూ సమేత శ్రీ శృంగార వల్లభ స్వామికి విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు. దూర ప్రాంతాల నుంచి సైతం వేలాదిగా భక్తులు తరలి వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. స్వామి వారి దర్శనాలకు వచ్చిన భక్తుల ద్వారా శనివారం ఒక్కరోజే రికార్డ్స్ స్థాయిలో రెండు లక్షల 11 వేల 270 రూపాయల ఆదాయం లభించినట్లు ఈవో వడ్డీ శ్రీనివాసరావు తెలిపారు. స్వామి దర్శనాలకు వచ్చిన భక్తులకు ఉదయం పులిహోర ప్రసాదాన్ని, మధ్యాహ్నం అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. శతాబ్దాల చారిత్రిక ప్రాధాన్యత కలిగిన తొలి తిరుపతిలో శృంగార వల్లభ స్వామి దర్శనం సర్వ శుభకరమని అర్చకులు నారాయణచార్యులు తెలిపారు. దూర ప్రాంతాల నుండి స్వామి దర్శనాలకు వస్తున్న భక్తులకు షడ్రుచుల భోజన ప్రసాదాన్ని అందించడం పట్ల భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# హిట్ ఫ్రాంచైజీ.. నాల్గవ మూవీ కన్ఫర్మ్




మలయాళ సూపర్ హిట్ ఫ్రాంచైజీ 'దృశ్యం' నుంచి ఇప్పటి వరకు మూడు సినిమాలు వచ్చిన విషయం తెల్సిందే. ఒక కథకు కొనసాగింపు అన్నట్లుగా మూడు సినిమాలు సాగాయి. మూడో పార్ట్‌తో దృశ్యం ఫ్రాంచైజీ కథ ముగుస్తుందని అంతా భావించారు. కానీ దర్శకుడు జీతూ జోసెఫ్ ఇంకా రెండు మూడు పార్ట్‌లు తీయాలని బలంగా భావిస్తున్నట్లుగా ఉన్నాడు. అందుకే మూడో పార్ట్‌లోనూ సినిమా కథను ముగించకుండా సస్పెన్స్‌లోనే ఉంచాడు. దాంతో నాల్గవ పార్ట్ ఎప్పుడు ఉంటుందా అని అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇటీవల హీరో మోహన్ లాల్ ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ దృశ్యం నాల్గవ పార్ట్ మాత్రమే కాకుండా ఐదవ పార్ట్ సైతం ఉండే అవకాశాలు ఉన్నాయి అన్నట్లుగా చెప్పుకొచ్చాడు. ఆయన చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో చర్చనీయాంశం అయ్యాయి. ఇదే సమయంలో మలయాళ మీడియాలో దృశ్యం 4 కి సంబంధించిన ఏర్పాట్లు ప్రారంభం అయ్యాయి అంటూ వార్తలు మొదలు అయ్యాయి.

**జీతూ జోసెఫ్ దృశ్యం 4 రెడీ...**

దృశ్యం 3 సినిమాకు మంచి వసూళ్లు నమోదు అయ్యాయి. పైగా మోహన్ లాల్, జీతూ జోసెఫ్ కాంబోకి అభిమానులు పెరిగారు. జార్జ్ కుట్టి పాత్రతో మలయాళ ప్రేక్షకులు ఇప్పటికే బాగా కనెక్ట్ అయ్యారు. ఇతర భాషల్లోనూ దృశ్యంను ఒరిజినల్ వర్షన్ ను డబ్ చేసి రిలీజ్ చేస్తున్నారు. దృశ్యం 1, దృశ్యం 2ను తెలుగులో వెంకటేష్ చేసిన విషయం తెల్సిందే. కానీ దృశ్యం 3 ను మాత్రం మోహన్‌లాల్ నటించిన వర్షన్‌ను డబ్ చేసి విడుదల చేయడం జరిగింది. కనుక దృశ్యం 4ను రీమేక్ చేస్తారు అనుకోవడం లేదు. ఈ మధ్య కాలంలో భాషతో సంబంధం లేకుండా అన్ని భాషల సినిమాలు డబ్ అయ్యి మంచి వసూళ్లు నమోదు చేస్తున్నాయి. దృశ్యం 3 సైతం తెలుగు రాష్ట్రాల్లో భారీ వసూళ్లు నమోదు చేసింది. వెంకటేష్ నటించిన దృశ్యం సినిమాకు ఏమాత్రం తగ్గకుండా దృశ్యం 3తో మోహన్ లాల్ వసూళ్లు రాబట్టుకున్నాడు. అందుకే దృశ్యం 4 పైనా అంచనాలు ఉన్నాయి.

**మోహన్ లాల్ హీరోగా దృశ్యం...**

దర్శకుడు జీతూ జోసెఫ్ ఇప్పటికే నాల్గవ పార్ట్‌కు సంబంధించిన కథను రెడీ చేశాడని, త్వరలోనే మోహన్ లాల్‌తో ఫైనల్ చేయించుకుని స్క్రిప్ట్ ఫైనల్ చేసి షూటింగ్ మొదలు పెట్టబోతున్నాడు అంటూ ప్రముఖ మలయాళ సినీ పోర్టల్‌లో కథనం వచ్చింది. దాంతో దృశ్యం 4 పై అంచనాలు పెరుగుతూనే ఉన్నాయి. అన్ని అనుకున్నట్లుగా జరిగితే మలయాళ సినీ ప్రేక్షకులతో పాటు, అన్ని భాషల సినీ ప్రేక్షకులు దృశ్యం 4 సినిమాను 2027లోనే చూసే అవకాశం ఉంది. మోహన్ లాల్ దృశ్యంతో పాన్ ఇండియా స్టార్‌డం దక్కించుకున్నాడు. అందుకే దృశ్యం 4 పాన్ ఇండియా రేంజ్‌లో భారీ ఎత్తున బిజినెస్ చేసే అవకాశాలు ఉన్నాయి అని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. దృశ్యం 4 ప్రకటన రావడమే ఆలస్యం ప్రముఖ ఓటీటీలు డిజిటల్ రైట్స్‌ను దక్కించుకునేందుకు పోటీ పడే అవకాశాలు ఉన్నాయి.

**నాల్గవ పార్ట్‌తో రాబోతున్న దృశ్యం...**

ఒక మధ్యతరగతి కుటుంబానికి చెందిన వ్యక్తి తన కుటుంబాన్ని కాపాడుకోవడం కోసం చేసే ప్రయత్నమే దృశ్యం. మొదటి పార్ట్‌లో ఒక హత్యతో ప్రారంభం అయిన కథ మూడు పార్ట్‌ల వరకు ఆ కేసుకు సంబంధించిన విచారణ, ప్రతీకారం చుట్టూ తిరుగుతూ వచ్చాయి. మూడో పార్ట్‌లో కేసును తుది దశకు తీసుకు వెళ్లినట్లుగా అనిపించింది. కానీ చివర్లో ట్విస్ట్ ఇచ్చారు.

నాల్గవ పార్ట్‌లో మరింత ఆసక్తికరంగా కథ సాగే అవకాశాలు ఉన్నాయి. దృశ్యం మొదటి పార్ట్ వచ్చి దశాబ్దం దాటుతున్నా ఇప్పటికీ ఫ్రాంచైజీకి ఈ స్థాయి క్రేజ్ ఉండటానికి కారణం దర్శకుడు జీతూ జోసెఫ్ జనరేషన్‌కు తగ్గట్లుగా కథను అల్లడం అని చెప్పుకోవచ్చు. కథలో వచ్చే టిస్ట్‌లు ఏమాత్రం తగ్గలేదు. నాల్గవ పార్ట్‌తో మరోసారి దర్శకుడు జీతూ జోసెఫ్ సర్‌ప్రైజ్ చేస్తాడా అనేది చూడాలి.

# దేవకన్యలా మెరిసిన మానస వారణాసి.. గ్రేస్‌ఫుల్ పిక్స్ వైరల్!



టాలీవుడ్ యంగ్ హీరోయిన్ మానస వారణాసి ఫెమినా మిస్ ఇండియా 2020 విజేతగా నిలిచారు. 'దేవకీ నందన వాసుదేవ'తో ఎంట్రీ ఇచ్చిన ఈ భామ ఇప్పుడు తన ట్రెడిషనల్ గ్రేస్‌తో కుర్రకారు గుండెలను కొల్లగొడుతోంది. హైదరాబాద్‌కే చెందిన ఈ ముద్దుగుమ్మ మిస్ వరల్డ్ 2021 పోటీల్లో టాప్-13లో నిలిచి దేశం గర్వపడేలా చేసింది. రీసెంట్‌గా రిలీజైన 'కపుల్ ఫ్రెండ్లీ' సినిమాతో మంచి హిట్ కొట్టిన ఈ అందాల భామ, సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన లేటెస్ట్ ఫొటోషూట్ ప్రస్తుతం ఫ్యాన్స్‌ని మంత్రముగ్ధులను చేస్తోంది.

**'బ్రీజ్' తాకిడికి రెక్కలు విప్పుకున్న అందం:**

మానస వారణాసి "బ్రషెడ్ బై ది బ్రయీజ్ "అంటూ ఇన్స్టాగ్రామ్‌లో పంచుకున్న పిక్స్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. లైట్‌వెయిట్, పారదర్శకమైన శారీ డ్రేప్‌లో ఆమె కనిపించిన తీరు దేవకన్యను తలపిస్తోంది. ఇక ప్లెయిన్ వైట్ స్లీవ్‌లెస్, హై-నెక్ బ్లౌజ్‌తో రూపొందించిన ఈ మోడరన్ అండ్ ట్రెడిషనల్ కాంబినేషన్ ఆమెకు ఎంతో క్లాసీ అండ్ ఫ్రెష్ లుక్‌ని ఇచ్చింది. సింపుల్ జ్యువెలరీ.. సోయగం డబుల్: ఎక్కువ హడావుడి లేకుండా మినిమల్ టచ్‌తో ఆమె చేసిన ఈ ఫొటోషూట్ అందరినీ ఆకట్టుకుంటోంది. సంప్రదాయబద్ధమైన సిల్వర్ ఝుంకాలు, చేతికి ఒక సన్నటి బ్రాస్‌లెట్ మాత్రమే ధరించి తన సహజ సౌందర్యాన్ని ప్రదర్శించింది. ఇక కామెంట్ బాక్స్‌లో నెటిజన్లు "ఏంజెల్", "అచ్చ తెలుగు అందం", "సూపర్బ్" అంటూ ప్రశంసల వర్షం కురిపిస్తూ లైకుల సునామీ సృష్టిస్తున్నారు.

**'కపుల్ ఫ్రెండ్లీ' హిట్‌తో ఫుల్ జోష్:**

మోడలింగ్‌లో రాణించిన మానస వారణాసి, నటనలోనూ తన మార్క్ చూపిస్తోంది. సంతోష్ శోభన్ సరసన ఆమె నటించిన రొమాంటిక్ ఎంటర్‌టైనర్ 'కపుల్ ఫ్రెండ్లీ' బాక్సాఫీస్ వద్ద మంచి హిట్ టాక్ తెచ్చుకోవడంతో ఈ భామ ఫుల్ ఖుషీగా ఉంది. ఇక అశ్విన్ చంద్రశేఖర్ దర్శకత్వంలో, యూవీ కాన్సెప్ట్స్ బ్యానర్‌పై వచ్చిన ఈ సినిమాతో నటిగా మానస తన స్థానాన్ని మరింత బలంగా సుస్థిరం చేసుకుంది. అందం, అభినయంతో పాటు హుందాతనంతో కూడిన సంప్రదాయ లుక్స్‌కి కేరాఫ్ అడ్రస్‌గా మారుతోంది మానస వారణాసి. ఇక క్యూట్ అండ్ క్లాసీ ఫోజులతో కుర్రకారు మనసు దోచుకున్న ఈ తెలంగాణ బ్యూటీ, రాబోయే రోజుల్లో తెలుగు చిత్రసీమలో మరిన్ని బిగ్ ఆఫర్లతో సంచలనం సృష్టించడం ఖాయంగా కనిపిస్తోంది.

# చరణ్..తారక్ ఆ సౌండ్ సరిపోదు!




ప్రపంచ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఆర్‌ఆర్‌ఆర్ వంటి ఇండస్ట్రీ హిట్ తర్వాత గ్లోబల్ స్టార్స్ రామ్ చరణ్ - యంగ్ టైగర్ ఎన్టీఆర్ కెరీర్ పట్ల భారీ అంచనాలు ఏర్పడ్డాయి. దర్శకధీరుడు రాజమౌళి తెరకెక్కించిన ఆ చిత్రం బాక్సాఫీస్ వందల కోట్ల వసూళ్లను సాధించడంతో ఇద్దరు హీరోల తదుపరి సినిమాలపై అంచనాలు తారాస్థాయికి చేరాయి. అయితే ఆ పాన్-ఇండియా క్రేజ్‌కు తగినట్లుగా ఆ తర్వాత ఇద్దరి నుంచి రిలీజ్ అయిన చిత్రాలుచెరో 300 కోట్ల వసూళ్లతోనే సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఎన్టీఆర్ నటించిన దేవర చిత్రం కొంతమేర మంచి వసూళ్లను రాబట్టగా... రామ్ చరణ్ నటించిన -పెద్ది- కూడా 300 కోట్ల వసూళ్లనే రాబట్టింది.

ఆర్‌ఆర్‌ఆర్ వంటి గ్లోబల్ బ్లాక్‌బస్టర్ ఇచ్చిన ఊపును చూస్తే ఈ స్థాయి వసూళ్లు ఆ స్టార్ హీరోల స్థాయికి సరిపోవనే అభిప్రాయం ట్రేడ్ వర్గాల్లో గట్టిగా వినిపిస్తోంది. వందల కోట్లతో సరిపెట్టుకోకుండా దేశవ్యాప్తంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసేలా వారి సినిమాల సౌండ్ ఉండాలని విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రస్తుత పాన్-ఇండియా బాక్సాఫీస్ లెక్కల ప్రకారం 300 కోట్ల కలెక్షన్లు అనేది కేవలం సాధారణ మైలురాయి మాత్రమే. ప్రశాంత్ నీల్, సుకుమార్, సందీప్ రెడ్డి వంగాలాంటి డైరెక్టర్లతో సినిమాలు చేస్తున్న అగ్ర హీరోలు కనీసం 600 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లను రాబట్టే సత్తా ఉన్న ప్రాజెక్ట్‌లను అందించాలి. అప్పుడే వారు పాన్-ఇండియా రేసులో పూర్తి ఆధిపత్యాన్ని ప్రదర్శించగలరని ట్రేడ్ పండితులు అభిప్రాయ పడుతున్నారు. తదుపరి చిత్రాలతోనైనా రామ్ చరణ్ - తారక్ ఇద్దరూ బాక్సాఫీస్ వద్ద సరికొత్త వసూళ్ల సునామీ సృష్టించాల్సిన బాధ్యత ఉంది. ప్రాంతీయ మార్కెట్‌ను దాటి నార్త్ ఓవర్సీస్ మార్కెట్లలోనూ తిరుగులేని వసూళ్లు సాధించినప్పుడే గ్లోబల్ స్టార్స్ అనే ట్యాగ్‌కు పరిపూర్ణత వస్తుంది. దర్శకుల ఎంపికలోనూ, కథా బలం విషయంలోనూ మరింత దూకుడుగా వ్యవహ రించాల్సిన సమయం ఆసన్నమైంది. అయితే రామ్ చరణ్, ఎన్టీఆర్ ఇద్దరికీ ఉన్న మాస్ ఫాలోయింగ్, నటనపై ఉండే పట్టును బట్టి చూస్తే 600 కోట్ల మార్కును దాటడం వారికి పెద్ద కష్టమేమీ కాదు. సరైన కథాంశం, పక్కా కమర్షియల్ హంగులతో కూడిన స్క్రిప్ట్ పడితే బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల వర్షం కురవడం ఖాయం. అభిమానులు కూడా హిట్‌లతో సరిపెట్టుకోకుండా బాక్సాఫీస్ రికార్డులను బద్దలు కొట్టే రేంజ్ సక్సెస్ కోసం ఎదురు చూస్తున్నారు. మొత్తానికి ఆర్‌ఆర్‌ఆర్ తర్వాత వచ్చిన సినిమాలతో ఆశించిన స్థాయిలో బాక్సాఫీస్ వద్ద సౌండ్ వినిపించలేదనే విమర్శలకు తదుపరి ప్రాజెక్ట్‌లతో రామ్ చరణ్, తారక్ గట్టి సమాధానం ఇవ్వాల్సి ఉంది. ఒక్కో హీరో అప్ కమింగ్ చిత్రాలతో కనీసం 600 కోట్ల కలెక్షన్ల క్లబ్‌లో చేరితేనే పాన్-ఇండియా రేసులో అసలైన సంచలనాలు సృష్టించినట్లవుతుంది.

# కాంట్రవర్సీ క్వీన్‌తో రెబల్ తాప్సీ బిగ్ ఫైట్.. ఇండస్ట్రీలో బిగ్ డిబేట్





కాంట్రవర్సీ క్వీన్ కంగనా రనౌత్ ముక్కుసూటి తత్వం గురించి తెలిసిందే. తన ముందు ఎంత పెద్ద తోపులు ఉన్నా, సూటిగా విమర్శల దాడికి దిగడం తన నైజం. అయితే ఇప్పుడు వివాదాల క్వీన్‌తోనే నేరుగా ఢీకొట్టేందుకు రెబల్ క్వీన్ తాప్సీ పన్ను ఏమాత్రం వెనుకాడటం లేదు. బాలీవుడ్‌లో కంగన ఎంత బోల్డ్‌గా మాట్లాడుతుందో.. తాప్సీ కూడా అంతే సూటిగా, స్పష్టంగా మాట్లాడే నైజం ఉన్న వ్యక్తి. ఎవరికీ భయపడకుండా తన అభిప్రాయాలను నిర్మొహమాటంగా వెల్లడించే ఈ ధోరణి వల్ల ఇండస్ట్రీలో కంగన తరహాలోనే తాప్సీకి శత్రువులు పెరిగినా.. ఒక బలమైన స్వతంత్ర వ్యక్తిత్వమున్న నటిగా తనకంటూ తిరుగులేని గుర్తింపును సంపాదించుకుంది. ఇటీవల ఒక మీడియా ఈవెంట్‌లో తాప్సీ తన పెంపకం గురించి చేసిన వ్యాఖ్యలపై కంగనా తీవ్రంగా స్పందించడంతో ఈ వివాదం మరోసారి వార్తల్లో నిలిచింది. ఒక ఇంటర్వ్యూలో మాట్లాడిన తాప్సీ పన్ను, కంగనాతో ఉన్న విభేదాలపై స్పందిస్తూ.. ఎవరి మాటతీరైనా వారు పెరిగిన వాతావరణం, పెంపకంపైనే ఆధారపడి ఉంటుందని వ్యాఖ్యానించారు.

ఈ వ్యాఖ్యలను తన తల్లిదండ్రులను ఉద్దేశించి చేసిన విమర్శలుగా భావించిన కంగన ఇన్‌స్టాగ్రామ్ లో తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తాప్సీని సస్తీ కాపీ (చౌకబారు కాపీ) అని సంబోధిస్తూ..తను నటిస్తున్న తదుపరి సినిమాను బి-గ్రేడ్ చిత్రంగా వర్ణించారు. అయితే కొంతసేపటికే కంగనా ఆ పోస్టులను డిలీట్ చేశారు. కంగనా విమర్శలపై తాప్సీ పన్ను ఎక్కడా నేరుగా కంగనా పేరు ఎత్తకుండా.. తన సోషల్ మీడియా ఖాతాలో హెన్స్ ప్రూవ్డ్ (కాబట్టి నిరూపితమైంది) అంటూ ఒక పరోక్ష పోస్ట్ పెట్టారు. కంగనా వ్యాఖ్యలు తన అభిప్రాయాన్ని నిజం చేశాయని చెప్పకనే చెబుతూ తాప్సీ ఇచ్చిన ఈ కౌంటర్ నెటిజన్ల దృష్టిని విశేషంగా ఆకర్షించింది. ఈ ఇద్దరి మధ్య వివాదం ఈనాటిది కాదు.. 2019లో కంగనా సోదరి రంగోలి చందేల్ మొదటిసారిగా తాప్సీని -సస్తీ కాపీ- అని సంబోధించారు. ఆ తర్వాత 2020లో నెపోటిజం వివాదం సమయంలో కూడా కంగనా తాప్సీని బి-గ్రేడ్ నటి అని పదే పదే విమర్శించారు. అప్పటి నుంచి వీరిద్దరి మధ్య మాటల యుద్ధం సాగుతూనే ఉంది. ఈ సరికొత్త మాటల యుద్ధంతో బాలీవుడ్ మీడియాలో మరోసారి వేడి రాజుకుంది. 2019లో కంగనా సోదరి రంగోలి తాప్సీని సస్తీ కాపీ అనడం.. ఆ తర్వాత నెపోటిజం గొడవల్లో తాప్సీని బి-గ్రేడ్ నటి అని కంగనా వేధించడం పాత విషయాలే అయినా కానీ.. తాప్సీ ప్రతిసారీ అంతే ధైర్యంగా తిప్పికొట్టింది. కంగనను ఒక రెబల్ వివాదాల క్వీన్ అనుకుంటే, అంతకుమించి పెద్ద రెబల్‌లా తాప్సీ నిలబడటం.. మాటకి మాటా.. కౌంటర్‌కి కౌంటర్ ఇస్తూ ఈ ఫైటింగ్‌ను కొనసాగించడం ఇప్పుడు సినీ వర్గాల్లో ఆసక్తికర చర్చగా మారింది. తాప్సీలోని ఈ తిరుగుబాటు తత్వం కేవలం తన వ్యక్తిగత జీవితానికే పరిమితం కాలేదు. అది తన సినిమాల ఎంపికలోనూ స్పష్టంగా కనిపిస్తుంది. రొటీన్ కమర్షియల్ హంగామా.. గ్లామర్ పాత్రలకు దూరంగా ఉంటూ పింక్, తప్పాడ్ వంటి పవర్ ఫుల్ కాన్సెప్ట్ ఓరియెంటెడ్ కథలను, వైవిధ్యమైన జానర్ బ్లెండ్ లేడీ ఓరియెంటెడ్ సినిమాలను ఎంచుకోవడానికి ఈ మనస్తత్వమే కారణం. అందుకే నేటి తరం జెన్ జీ ప్రేక్షకులు తాప్సీని కేవలం ఒక నటిగానే కాకుండా.. తమ స్వరాన్ని వినిపించే ఒక మహోన్నత మహిళకు ప్రతీకగా చూస్తున్నారు. ప్రస్తుతం తాప్సీ పన్ను తన నటనతో మరోసారి మెప్పించేందుకు గంధారి సినిమాతో సిద్ధమవుతున్నారు. దేవాశిష్ మఖిజా దర్శకత్వంలో తెరకెక్కిన ఈ యాక్షన్ థ్రిల్లర్ నెట్‌ఫ్లిక్స్ ఓటీటీలో ప్రేక్షకుల ముందుకు రానుంది. నిజజీవితంలో ఎలాంటి వివాదాలు ఎదురైనా తన ఆత్మవిశ్వాసాన్ని తగ్గనివ్వకుండా ముందుకు సాగుతున్న తాప్సీ తీరు తను నటిస్తున్న తదుపరి ప్రాజెక్టులపై అంచనాలను మరింత పెంచుతోంది.

# రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు జిన్నాం విద్యార్థులు




**గజపతినగరం, (రాజధాని వార్తలు):** రాష్ట్రస్థాయి అమరావతి ఛాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొనేందుకు అండర్ -17 బాలుర, బాలికల జిల్లా హాకీ జట్టుకు మండలంలోని జిన్నాము జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 14 మంది విద్యార్థులు ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొంచాడ సన్యాసి నాయుడు శనివారం విలేకరులకు తెలియజేశారు . అండర్ -17 బాలుర జిల్లా జట్టుకు ఆర్.సుశాంత్, పి.గౌరినాయుడు, ఎం.లక్ష్మీనారాయణ, కే.ధనుష్, ఎం.కిరణ్, డి.లక్ష్మీనారాయణ, ఎం.జగన్, జి.మోహన్ చంద్ ఎంపికయ్యారు. అలాగే బాలికల అండర్ -17 జిల్లా జట్టుకు పి.రేవతి, కే.ఆదిలక్ష్మి, పి.దీక్ష, ఎం. వసంత, పి.నీరజ ఎంపికైనట్లు తెలిపారు. ఈనెల 24, 25, 26 తేదీల్లో తిరుపతిలో జరగనున్న రాష్ట్రస్థాయి అమరావతి ఛాంపియన్ షిప్ పోటీల్లో జిల్లా జట్టు తరుపున ప్రాతినిధ్యం వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు సన్యాసినాయుడు, ఫిజికల్ డైరెక్టర్ జి.సునీత, ఉపాధ్యాయులు అభినందించారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబుకి స్వాగతం పలికిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్







**శృంగవరపుకోట, (విజయనగరం), (రాజధాని వార్తలు):** స్థానిక ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి స్వగృహానికి విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని హెలిపాడ్ వద్ద రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కలిసి స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకి పుష్పగుచ్ఛం అందజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో కలిసి ఎమ్మెల్యే లలిత కుమారి ఇంటికి వెళ్లారు. వారి కుటుంబ సభ్యులతో ముచ్చటించటంతో పాటు ఆశీర్వాదం అందజేశారు.

# నెల్లూరు పినాకిని లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వెరికోస్ వేయిన్స్ ఉచిత వైద్య శిబిరం









**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు నగరంలోని పొగతోట విజయ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌నందు నెల్లూరు పినాకిని లైన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో హైదరాబాద్ నందు ప్రముఖ AVIS హాస్పిటల్‌కు చెందిన వెరికోస్ వేయిన్స్ స్పెషలిస్ట్ డాక్టర్ హరీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ హరీష్ మాట్లాడుతూ వెరికోస్ వేయిన్స్ అనే వ్యాధితో దాదాపు 40 శాతం మంది బాధపడుతున్నారని, సలహాల కొరకు నెల్లూరులో విజయ హాస్పిటల్‌లో నెలలో ఒకరోజు అందుబాటులో ఉంటామని, చికిత్స అవసరమైన వారికి అధునాతన లేజర్ చికిత్స అందుబాటులోకి తీసుకొచ్చామని, కావున నెల్లూరు జిల్లా పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి నెల్లూరు పినాకిని లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఎం ఏ వి వి ప్రసాద్, సెక్రటరీ బాలాజీ, ట్రెజరర్ అనిల్ కుమార్ యాదవ్ సహాయ సహకారాలు అందించారు.

# జనసేన పార్టీ అండగా నిలుస్తుంది

**- మత్స్యకారుల పట్ల పవన్ కళ్యాణ్‌కు ఎనలేని గౌరవం**

**- పవన్ దృష్టికి తీసుకువెళ్లి అన్ని విధాల ఆదుకుంటాం**



**అల్లవరం, (రాజధాని వార్తలు):** సముద్రంలో వేటకు వెళ్లి 20 రోజులైనా ఆచూకీ లభ్యం కానీ మత్స్యకారుల కుటుంబాలకు జనసేన పార్టీ అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని పార్టీ నేతలు భరోసా ఇచ్చారు. ఈనెల 3వ తేదీన సముద్రంలో వేటకు వెళ్లి నేటికి ఆచూకీ తెలియని మత్స్యకారుల కుటుంబాలను కల్వకొలను తాతాజీ, ఇసుకపట్ల రఘుబాబు,ఆత్మ చైర్మన్ చిక్కం సుధా సూర్య మోహన్‌లు పార్టీ శ్రేణులతో కలిసి శనివారం ఓడలరేవులో పరామర్శించి ధైర్యం చెప్పారు. అమలాపురం ఎంపీ హరీష్ బాలయోగితో రఘు బాబు, తాతాజీలు ఫోన్లో మాట్లాడి కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సహాయక, గాలింపు చర్యలు చేపట్టి వారి ఆచూకీ కను గొనాలని కోరారు. ప్రధాన మంత్రి మోడీ, రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్‌ల అపాయింట్మెంట్ తీసుకున్నానని వారితో మాట్లాడి గాలింపు చర్యలు ముమ్మరం చేసి మత్స్య కారుల ఆచూకీ కనుగొనాలని కోరతానని హరీష్ బాలయోగి తెలిపారు. సముద్రంలో వేటకు వెళ్లి 20 రోజులైనా ఆచూకీ లేకుండా పోయిన మత్స్యకారుల విషయాన్ని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకు వెళ్లి వారి కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని జనసేన నాయకులు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కంకిపాటి వీరబాబు, చిట్నీడి శ్రీను, ఓడలరేవు జనసేన పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు గంగాభవాని, నాగరాజు, అవనిగడ్డ వెంకటరాజు, కలిగితి సత్యనారాయణ, పొన్నమండ ఏసుబాబు, చిలకలపూడి ప్రసాద్, కొల్లు రాజు, చిలకలపూడి రాంబాబు, తాడి కమలనాభం తదితరులు పాల్గొన్నారు.

# తరతరాల అనుబంధం - ఇది తెలుగుదేశం పార్టీ కుటుంబం

**- ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి ఇంట వివాహ వేడుకలు - స్వయంగా విచ్చేసి కాబోయే వధూవరులను ఆశీర్వదించిన సీ.ఎం చంద్రబాబు**







**శృంగవరపుకోట, (విజయనగరం), (రాజధాని వార్తలు):** తెలుగు దేశం పార్టీ ఆవిర్భావం నుంచి నందమూరి, నారా కుటుంబాలతో కోళ్ల కుటుంబానికి ఉన్న అనుబంధం ఎనలేనిది. పార్టీ స్థాపన నాటి నుండి దివంగత మాజీ మంత్రి కోళ్ల అప్పలనాయుడు చూపిన నిబద్ధత, అందించిన సేవలు పార్టీ చరిత్రలో చిరస్మరణీయం. ఆనాటి నుండి మొదలైన ఈ ఆత్మీయ బంధం తరాలు మారుతున్నా మరింత పటిష్టంగా కొనసాగుతోంది. ఈ క్రమంలో ఎస్.కోట శాసనసభ్యురాలు కోళ్ల లలితకుమారి, కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్‌ల కుమార్తె చి.ల.సౌ. కోళ్ల అస్మితానాయుడు, వరుడు చి.చప్ప ఎర్ని పవన్ మౌళిల వివాహం ఈ నెల 27న వైభవంగా జరగనుంది. ఈ శుభకార్యాన్ని పురస్కరించుకుని గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎస్.కోటలోని ఎమ్మెల్యే స్వగృహానికి స్వయంగా విచ్చేశారు.

**ఆత్మీయ పలకరింపులు - ఆశీర్వచనాల వర్షం**

ఎమ్మెల్యే నివాసానికి చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి కుటుంబ సభ్యులు, పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. అనంతరం కాబోయే నూతన వధూవరులను ముఖ్యమంత్రి మనస్ఫూర్తిగా ఆశీర్వదించి, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి స్వర్గీయ కోళ్ల అప్పలనాయుడు నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ, కుటుంబ సభ్యుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి రాకతో ఆ ప్రాంగణంలో సందడి వాతావరణం నెలకొంది. అనంతరం కోళ్ల అప్పలనాయుడు కుటుంబ సభ్యులందరితో కలిసి ముఖ్యమంత్రి చిరునవ్వుతో గ్రూప్ ఫోటో దిగారు. అధినేత స్వయంగా ఇంటికి వచ్చి శుభాకాంక్షలు తెలపడం పట్ల ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి, ఆమె కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు

**- అమలాపురంలో అభిమానుల మెగా సందడి**

**- చిరంజీవి అంటే సేవకు ప్రతిరూపం : ఎమ్మెల్యే ఆనందరావు - జన్మదిన వేడుకల్లో పలు సేవా కార్యక్రమాలు**







**అమలాపురం, (రాజధాని వార్తలు):** పద్మ విభూషణ్, మెగాస్టార్ డా.చిరంజీవి 71వ జన్మదిన వేడుకలను అమలాపురం గడియారం స్తంభం సెంటర్‌లో శనివారం ఉదయం చిరంజీవి యువత ఆధ్వర్యంలో నల్లా చిట్టిబాబు, యేడిద శ్రీను, నల్లా నాయుడు నేతృత్వంలో అభిమానుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, ఎంపీ హరీష్ మాధుర్, పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ, టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, అముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు తదితరులు హాజరై భారీ కేక్ కట్ చేసి చిరంజీవికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆనందరావు మాట్లాడుతూ చిరంజీవి సినీ రంగంలో తన కంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకోవడంతో పాటు, సేవా కార్యక్రమాల ద్వారా కోట్లాది మంది అభిమానుల హృదయాల్లో స్థానం సంపాదించుకు న్నారని అన్నారు. రక్తదానం, నేత్రదానం వంటి సేవా కార్యక్రమాలకు చిరంజీవి అందించిన స్ఫూర్తి ఎంతో గొప్పదని, ఆయనను ఆదర్శంగా తీసుకుని అభిమానులు సామాజిక సేవలో ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. చిరంజీవి నిర్వ హిస్తున్న బ్లడ్ బ్యాంక్, ఐ బ్యాంక్‌తో పాటు ఆయన చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలను పలువురు నాయకులు కొనియాడారు. అనంతరం మహిళలకు చీరలు, దుప్పట్లు, దుస్తులు పంపిణీ చేసి, పట్టణ ప్రముఖులను ఘనంగా సత్కరించారు. అనంతరం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ చిక్కాల గణేష్, బిజెపి సీనియర్ నేతలు యాళ్ళ దొరబాబు, మోకా వెంకట సుబ్బారావు, టీడీపీ నేత తిక్కిరెడ్డి నేతాజీ, మండేల బాబి, నల్లా అజయ్, నల్లా సంజయ్, నల్లా పవన్ కుమార్, నల్లా మల్లిబాబు, జనసేన నేతలు ఆర్డీఎస్ ప్రసాద్, సూధా చిన్న, పిండి రాజా, గండి స్వామి, తిక్కా సత్యలక్ష్మి, అర్లపల్లి దుర్గాప్రసాద్, రేకపల్లి వరప్రసాద్, శిరిగినీడి వెంకటేశ్వరరావు, చిక్కం కిట్టు, గొర్తి పవన్, వేమా నరశింహులు, ఆచంట శ్రీను, చింతపల్లి చిన్న, ఆకుల సూర్యనారాయణమూర్తి, దేశంశెట్టి లక్ష్మీనారాయణ, పెచ్చెట్టి విజయలక్ష్మి, చిక్కం సుధా, బద్రి రమ, ఆకెళ్ళ నారాయణమూర్తి సలాది బుచ్చి రాజు, మోరం దొరబాబు, తిక్కిరెడ్డి వాసు, కూటమి నాయ కులు, పెద్ద సంఖ్యలో మెగా అభిమానులు పాల్గొన్నారు.

# మరిడమ్మ సన్నిధిలో "చాగంటి కుటుంబం" ప్రత్యేక పూజలు




**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** పెద్దాపురం మరిడమ్మ అమ్మవారి ఆలయంలో ప్రముఖ ప్రవచనకర్త బ్రహ్మశ్రీ "చాగంటి కోటేశ్వరరావు" కుటుంబం శనివారం ప్రత్యేక పూజలు చేపట్టారు. ఆలయ కార్య నిర్వహణ అధికారిణి, దేవాదాయ సహాయ కమిషనర్ కే విజయలక్ష్మి ఏడాది నూతనంగా అమలు చేస్తున్న అమ్మవారికి దోసెడు పసుపు కొమ్ములు కార్యక్రమంలో పాల్గొనేందుకు ప్రవచనకర్త కోటేశ్వరరావు కుటుంబంతో విచ్చేసి అమ్మవారి కలశాలలో దోసెడు పసుపు కొమ్ములను సమర్పించారు. ఈ సందర్భంగా కుటుంబం మరిడమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ మండపంలో చాగంటి కుటుంబానికి పండిత ఆశీర్వచనాలు అందించి, అమ్మవారి చిత్రపటాన్ని అందించి ఆలయ అధికారి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, అర్చకులు పాల్గొన్నారు.

# సర్దార్ భగత్ సింగ్ జాతీయ పురస్కారం అందుకున్న "మనోవిజ్ఞాన వేదిక" సామాజిక సేవా సంస్థ కన్వీనర్ డాక్టర్ మున్నం చిన్నసుబ్బారెడ్డి






**పొన్నూరు, (రాజధాని వార్తలు):** గుంటూరు జిల్లా, పొన్నూరులోని శ్రీ ప్రగడ కోటయ్య కళ్యాణ మండపంలో మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ 10వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరం మరియు వివిధ సామాజిక సేవారంగాలలో కృషి చేస్తున్న మానవతా మూర్తులకు గౌరవ పురస్కారాల ప్రధానోత్సవం వైభవంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో బాపట్లజిల్లా, పిట్టలవానిపాలెం మండలం, పిట్టలవానిపాలెం గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు, రచయిత మరియు మనోవిజ్ఞాన వేదిక కన్వీనర్ డాక్టర్ మున్నం చినసుబ్బారెడ్డికి.. స్వాతంత్ర్య సమరయోధుడు, భారతదేశ విప్లవసింహం సర్దార్ భగత్ సింగ్ జాతీయ పురస్కారం లభిం చింది. ఈ పురస్కారాన్ని వంగవీటి ఆశాకిరణ్, మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియే షన్ అధ్యక్షులు తిరుమలశెట్టి ఉమాశంకర్, ప్రముఖ ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ నారాయణరెడ్డి మరియు ఇతర ప్రముఖుల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఉమాశంకర్ మాట్లాడుతూ...పిట్టలవానిపాలెం మండల కేంద్రం మరియు బెంగుళూరు ప్రాంతాలలో ప్రముఖ సామాజికవేత్త డాక్టర్ రుద్రరాజు వెంకట రవి, వేద పండితులు అల్లూరు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం అర్చకులు, ప్రవచనకర్త వేదాంతం రఘు కుమార్ మరియు డాక్టర్ ఎంసిహెచ్. సుబ్బారెడ్డి తదితరులు స్థాపించిన "మనోవిజ్ఞాన వేదిక" సామాజిక సంస్థ ద్వారా ప్రభుత్వ పాఠశాలలలో మరియు కళాశాలలలో విద్యార్థులకు మానసిక విజ్ఞానం మరియు సమాజం యెడల సరైన అవగాహన కల్పిస్తూ, వారి అభివృద్ధి కోసం, భారతదేశ సర్వతోముఖాభివృద్ధి కోసం ఏ విధంగా చిన్నప్పటినుంచే మంచి అలవాట్లు నేర్చుకోవాలనే వివిధ అంశాలను నేర్పిస్తున్నారని అన్నారు. వివిధ ప్రాంతాలలో గ్రంథాలయాలకు, పశువుల ఆసుపత్రులకు, విద్యాల యాలకు అనేక రకాల మెటీరియల్స్ పంపిణీ చేస్తూ, అక్షరాస్యత పెంపునకు మనో విజ్ఞాన వేదిక సంస్థ ద్వారా అవిరళ కృషి చేస్తున్నారన్నారు. ఈ మనోవిజ్ఞాన వేదిక పెద్దలు డాక్టర్ రుద్రరాజు వెంకట రవి అనేక దేవాల యాల నిర్మాణం కోసం విరాళాలు అందజేశారు అన్నారు. అంతేకాకుండా కరోనా సమయములో ఎంతోమందికి ఎన్నో విధాల సహాయ సహకారాలు అందిస్తూ, కృష్ణపట్నం ఆనందయ్య ఆయుర్వేదం మందును కూడా కొన్ని వేల మందికి పంపిణీ చేశారని అన్నారు. నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణీ వంటి అనేక సేవాకార్యక్రమాలను గుర్తించి ఈ జాతీయ పురస్కారానికి మనో విజ్ఞాన వేదిక సామాజిక సేవా సంస్థ స్ఫూర్తి ద్వారా ఎంపిక చేశామన్నారు. అనంతరం మనోవిజ్ఞాన వేదిక కన్వీనర్ సీనియర్ జర్నలిస్ట్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ....రాజర్షి, సామాజికవేత్త, డాక్టర్ రుద్రరాజు వెంకటరవి ఆధ్వర్యంలో ఈ సేవా కార్యక్రమాలు నిర్విఘ్నంగా చేస్తున్నామన్నారు.

అనేక రకాల ఆధ్యాత్మిక, సామాజిక సేవా కార్యక్రమాలకు కావలసిన ఆర్థిక, సహాయ సహకారాలు అన్నింటినీ శ్రీ రుద్రరాజు వెంకటరవి అందజేస్తున్నారని ఈ పురస్కా రంమా మనోవిజ్ఞాన వేదిక సేవా సంస్థకు అందజేయడం తనకు చాలా ఆనందం కలిగించింది అన్నారు. ఈ పురస్కారం అందజేసిన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు, అధ్యక్షులు ఉమా శంకర్‌కి, ఈ సంస్థ సభ్యులు యావన్మందికి వినమ్రంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# నెల్లూరు నగర రూరల్‌లో వేలాది మంది ఆటో తోలుకొని జీవనం సాగిస్తున్నారు

## - ఆటో డ్రైవర్ల సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడా : రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఆటో డ్రైవర్లు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని ప్రత్యేకంగా కలిసి ఆటో డ్రైవర్ల సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడినందుకు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసారు. అతి త్వరలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని నెల్లూరుకు ఆహ్వానించి ఆటో డ్రైవర్లతో ప్రత్యేకంగా ఆత్మీయసమావేశం నిర్వహిస్తా. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. ఆటో డ్రైవర్ల ఆకాంక్షలకు, మనోభావాలు అనుగుణంగా పనిచేస్తాం. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. మీ సమస్యలపై నేరుగా అధికారుతో మాట్లాడి మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి.

# చిరంజీవి సేవా స్ఫూర్తి చిరస్మరణీయం : జనసేన నేత దుగ్గిశెట్టి సుజయ్‌బాబు

## - ఘనంగా మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్ సోదరుడు, మెగాస్టార్ కొణిదెల చిరంజీవి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం ఆనందంగా ఉందని జనసేన సీనియర్ నాయకుడు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు అన్నారు. శనివారం నెల్లూరు నగరంలోని మాగుంట లేఅవుట్‌లోని జనసేన జిల్లా కార్యాలయంలో చిరంజీవి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా సుజయ్‌బాబు మాట్లాడుతూ.. చిరంజీవి తెలుగు ప్రజల గుండెల్లో చెరగని స్థానం సంపాదించుకున్న మహానటుడని అన్నారు. కోట్లాది మంది అభిమానుల ప్రేమను పొందిన ఆయన కేవలం సినిమాలకే పరిమితం కాకుండా సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి తన వంతు సహకారం అందించారని తెలిపారు. రక్తదానం, నేత్రదానం వంటి సేవా కార్యక్రమాలకు చిరంజీవి అందించిన ప్రోత్సాహం ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచిందన్నారు. కష్టాల్లో ఉన్నవారికి అండగా నిలవాలనే సేవాభావాన్ని ఆయన అభిమానుల్లో పెంపొందించారని పేర్కొన్నారు. మెగాస్టార్‌గా కోట్లాది మంది అభిమానులను సంపాదించుకున్నప్పటికీ.. సేవా కార్యక్రమాల్లో ఆయన చూపించే మానవత్వం మరింత గొప్పదన్నారు. చిరంజీవి వ్యక్తిత్వంలోని వినయం, మంచితనం, సేవాభావం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని అన్నారు. ఆయన అడుగుజాడల్లో నడుస్తూ అభిమానులు ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. చిరంజీవి పుట్టినరోజును కేవలం వేడుకగా కాకుండా సేవా కార్యక్రమాల దినోత్సవంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ఎండలో రోడ్లపై వ్యాపారం చేసుకునే చిరు వ్యాపారులకు గొడుగులు అందించడం కూడా చిరంజీవి సేవా స్ఫూర్తికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. చిరంజీవి పేరు మీద నిర్వహించే ప్రతి సేవా కార్యక్రమం సమాజానికి ఉపయోగపడేలా ఉండాలని ఆకాంక్షించారు. అభిమానాన్ని మాటల్లో కాకుండా సేవా కార్యక్రమాల ద్వారా చాటుకోవడమే చిరంజీవికి ఇచ్చే నిజమైన గౌరవమన్నారు. చిరంజీవి నటన ఎన్నో తరాలకు ఆనందాన్ని పంచిందని, ఆయన సేవా దృక్పథం మరెన్నో తరాలకు స్ఫూర్తిని అందిస్తోందని సుజయ్‌బాబు పేర్కొన్నారు. చిరంజీవి ఆయురారోగ్యాలతో, సంతోషంగా మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు.

భగవంతుడు ఆయనకు సంపూర్ణ ఆయుష్షును ప్రసాదించాలని ప్రార్థిస్తూ.. మెగాస్టార్ చిరంజీవికి హృదయపూ ర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర వీరమహిళలు గుండ్లూరు నాగరత్నం, షేక్ ఆలియా మెగా యూత్ ఫోర్స్ రాష్ట్ర కో–కన్వీనర్ ప్రభు సాయి జిల్లా జనసేన నాయకులు శనివారపు అజయ్ బాబు, చిత్తూరు రాము, షేక్ ఆశిక్, ఆముదాల సుమంత్, చిన్ని రవి, శ్రీనివాసులు నాయుడు, వెంకటరమణ, నరసింహ గంగిశెట్టి, తెల్లం బాలు, హరీష్, జితేంద్ర, శివకుమార్, వీరమహిళలు హసీనా, మల్లికా, వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# 1న గుంటూరులో భారీ ర్యాలీ : ఏపీ సీపీఎస్ఈఏ

**విజయవాడ, (రాజధాని వార్తలు):** పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా సెప్టెంబరు 1న ఏపీ సీపీఎస్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గుంటూరులో భారీ నిరసన చేపట్టాలని నిర్ణయించినట్టు సంఘ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బాజీ పఠాన్, కరిమి రాజేశ్వరరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబరు 1 ఉదయం 10 గంటలకు గుంటూరు కలెక్టరేట్ నుంచి వేంకటేశ్వర మందిరం వరకు ర్యాలీ నిర్వహించి ప్రభుత్వానికి సమర శంఖం పూరిస్తామని పేర్కొన్నారు. రెండు దశాబ్దాలు నష్టపోయామని, ఇక తమ సహనం నశించిందని, ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, లేదంటే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. స్థానిక సంస్థల ఎన్నికల ముందే ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించకుంటే భారీమూల్యం చెల్లించక తప్పదని తెలిపారు.

**ఏపీ అమరావతి రెవెన్యూ ఎంప్లాయీస్ జేఏసీ మద్దతు**




సీపీఎస్ ఉద్యోగులు సెప్టెంబరు 1న గుంటూరులో తలపెట్టిన నిరసన ర్యాలీకి ఏపీ అమరావతి రెవెన్యూ ఎంప్లాయీస్ జేఏసీ మద్దతు ప్రకటించింది. జేఏసీ చైర్మన్ భూపతిరాజు రవీంద్రరాజు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేస్తూ ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో రెవెన్యూ ఉద్యోగులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# విద్యార్థుల భవిష్యత్తు బాధ్యత ఉపాధ్యాయులదే

## - ఉప విద్యాశాఖ అధికారి ప్రభాకర్ శర్మ



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** విద్యార్థులు భవిష్యత్తును తీర్చిదిద్దే గొప్ప బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని పెద్దాపురం ఉప విద్యాశాఖ అధికారి ప్రభాకర్ శర్మ అన్నారు. శనివారం సామర్లకోట మండలం వేట్లపాలెం జిల్లా పరిషత్ హై స్కూల్లో స్కూల్ కాంప్లెక్స్ సమావేశం సోషల్, మాథ్స్ సబ్జెక్టులకు సంబంధించిన సామర్లకోట, పెద్దాపురం ఉపాధ్యాయులకు నిర్వహించారు. ఈ సమావేశానికి కోర్స్ డైరెక్టర్ పి.అనురాధ అధ్యక్షత వహించగా, పెద్దాపురం ఉప విద్య శాఖ అధికారి ప్రభాకర్ శర్మ, సామర్లకోట మండల విద్యాశాఖ అధికారి పి.పుల్లయ్యలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభాకర శర్మ మాట్లాడుతూ మనమంతా ఈ సమాజానికి మార్గదర్శకం అని, ప్రతి కాంప్లెక్స్ సమావేశంలో ఒక కొత్త ఆలోచన తేవడానికి, మెరు గైన బోధన శైలిని అమలు చేయడానికి స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఉపాధ్యాయులు వృత్తిపరమైన నైపుణ్యాలను వెలికి తీయడానికి, బోధన పద్ధతులు మెరుగుపరచుకోవడానికి, విద్య ప్రమాణాలు పెంచుకోవడానికి ఈ స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు ఉపయోగపడతాయన్నారు. మండల విద్యాశాఖ అధికారి పుల్లయ్య మాట్లాడుతూ ప్రతినెల స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు నాలుగో శనివారం షెడ్యూల్ ప్రకారం సమావేశాలు నిర్వహించుకోవాలని, బోధనలో ఏర్పడుతున్న సందేహాలు నివృత్తి చేసుకోవాలని ప్రభుత్వ ఆదేశాలు ఇచ్చిందన్నారు. ఉపాధ్యాయులు ఆత్మవిశ్వాసం పెంపొందించడంతో పాటు బోధన పద్ధతులు మెరుగు పరచుకోవడానికి, అనుభవాల భాగస్వామి, కొత్త విద్యాసంస్కరణ అమలు, ప్రణాళికలపై అవగాహనపై శిక్షణ జరుగుతుందన్నారు. విద్యా ప్రమాణాలు మెరుగుపరచుకోవడానికి స్కూల్ కాంప్లెక్స్ వేదికలు ఎంతగానో దోహదపడతాయన్నారు. ఈ సమావేశంలో కోర్సు డైరెక్టర్ పి.అనురాధ, వేట్లపాలెం క్లస్టర్ రిసోర్స్ పర్సన్ ఏ వీర్రాజు, సబ్జెక్ట్ రిసోర్స్ పర్సన్లు వై గురు ప్రకాశ్, శివ ప్రసాద్, కే శాంతి ప్రియ, మేడపాడు రిసోర్స్ పర్సన్ కే.ఉమామహేశ్వరరావు, సామర్లకోట మండలం, అర్బన్, పెద్దాపురం మండలం, అర్బన్ ప్రాంతాలకు చెందిన సోషల్, మ్యాథ్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో వైద్య సేవల్లో ఏపీకి ఎనిమిదో స్థానం

## - దేశ వ్యాప్తంగా 28 రాష్ట్రాలపై కేంద్రం అధ్యయనం



**హైదరాబాద్, (రాజధాని వార్తలు):** గ్రామాల్లో వైద్య మౌలిక సదుపాయాల కల్పనలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే ఎనిమిదో స్థానంలో నిలిచింది. దేశంలోని 28 రాష్ట్రాల్లో గ్రామీణ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ల (సీహెచ్‌సీ) పనితీరు, వైద్య సిబ్బంది సేవలపై నిర్వహించిన తాజా అధ్యయనంలో ఏపీ 0.23 స్కోరు సాధించింది. కాగా, పొరుగు రాష్ట్రం తెలంగాణ జీరో స్కోరుతో చిట్టచివరి స్థానంలో నిలిచింది. కేంద్ర ప్రభుత్వ 'హెల్త్ డైనమిక్స్ ఆఫ్ ఇండియా–ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ హ్యూమన్ రిసోర్స్ (2022–23)' గణాంకాల ఆధారంగా, 'ప్రిన్సిపల్ కాంపోనెంట్ అనాలిసిస్' పద్ధతిలో రూపొందించిన 'గ్రామీణ ఆరోగ్య మౌలిక సదుపాయాల సూచీ' (రూరల్ హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇండెక్స్– హెచ్‌ఐఐ)లో రాష్ట్రాలకు ర్యాంకులు కేటాయించారు. అరుణాచల్ ప్రదేశ్ 1.00 స్కోరుతో దేశంలోనే మొదటి స్థానంలో నిలవగా... కేరళ (0.48), మేఘాలయ (0.34), మిజోరం (0.30), రాజస్థాన్ (0.29), తమిళనాడు (0.28), ఛత్తీస్‌గఢ్ (0.25), ఆంధ్రప్రదేశ్ (0.23) ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. వివిధ అంశాల ఆధారంగా ఈ సూచీని రూపొందించారు. ఒక లక్ష జనాభాకు ఎన్ని కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు ఉన్నాయి? ఎంతమంది ఫార్మసిస్టులు, రేడియాలజిస్టులు, ల్యాబ్ టెక్నీషియన్లు ఉన్నారు..? ప్రతీ వేయి మంది జనాభాకు ఉన్న వైద్యులు, నర్సు లు ఎంతమంది..? వంటి అంశా లను పరిగణ నలోకి తీసుకున్నారు. తెలంగాణ సున్నా స్కోరు నమోదు చేయడానికి తీవ్రమైన మౌలిక వసతుల కొరత ప్రధాన కారణం కాగా, రాష్ట్ర విభజన అనంతర వ్యవస్థాగత మార్పులు కూడా దీనికి పాక్షిక కారణం కావొచ్చని హెచ్‌ఐఐ సూచీ పేర్కొంది.

**సంపన్న రాష్ట్రాలూ వెనుకంజలోనే..**

ఆర్థికంగా అభివృద్ధి చెందిన పలు రాష్ట్రాల్లోనూ గ్రామీణ ఆరోగ్య మౌలిక వసతులు ఏమంత మెరుగ్గా లేవని హెచ్‌ఐఐ సూచీ వెల్లడించింది. గుజరాత్, మహారాష్ట్ర, పంజాబ్, కర్ణాటక, హరియాణా వంటి ఆర్థికంగా బలమైన రాష్ట్రాలు కూడా సూచీలో దిగువనే ఉన్నాయని పేర్కొంది. అన్ని రాష్ట్రాలకు ఒకే విధమైన ఆరోగ్య కార్యక్రమాలను అమలు చేయడం కంటే.. మౌలిక వసతులు, సిబ్బంది కొరత ఉన్న రాష్ట్రాలు, ప్రాంతాలను గుర్తించి వాటికి అనుగుణంగా ప్రత్యేక విధానాలు, బడ్జెట్ కేటాయింపులు అవసరమని సిఫారసు చేసింది.

# RAJADHANI CLASSIFIEDS Ad. Call
## 9440662699, rajadhanivartalu.com

### EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యన్ ఆర్ ఐ అకాడమీ ఆఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

### HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యంఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

### MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

### REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

### NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞాననందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ చి.రమేష్, మంగళగిరి 0863-999999

### RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యాబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

### COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎష్టానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోస్ మాస్కు 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పొట్లూబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699


# న్యూఢిల్లీ - పాట్నా విమానానికి తృటిలో తప్పిన ప్రమాదం



**పాట్నా:** న్యూఢిల్లీ నుంచి పాట్నా బయలుదేరిన ఎయిర్ ఇండియా విమానానికి తృటిలో ప్రమాదం తప్పింది. పాట్నాలోని జయప్రకాశ్ నారాయణ్ ఎయిర్‌పోర్టులో ల్యాండ్ అవుతున్న విమానాన్ని పక్షి ఢీ కొట్టింది. ఈ అంశాన్ని ఎయిర్ పోర్ట్ అధికారుల దృష్టికి పైలట్ తీసుకెళ్లారు. దీంతో ఎయిర్ పోర్ట్‌లో ఫైర్, అత్యవసర సేవలను అధికారులు మోహరించారు. ఎయిర్‌పోర్ట్‌లో ల్యాండ్ అయిన ఈ విమానానికి సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. రన్ వేపై దిగుతున్నప్పుడు విమానం కుడి వైపు ఇంజిన్‌ను పక్షి ఢీకొట్టినట్లు పరిశీలనలో తెలిందన్నారు. కానీ విమానం ఇంజిన్‌కు ఎటువంటి నష్టం జరగలేదన్నారు. ఈ సమయంలో విమానంలో 160 మంది ప్రయాణికులు ఉన్నారని వివరించారు. భద్రతా తనిఖీల అనంతరం ఈ విమానం ఢిల్లీకి దాదాపు గంటన్నర ఆలస్యంగా బయలుదేరిందని ఎయిర్ పోర్ట్ అధికారులు వివరించారు. మరోవైపు ఈ వారంలో పాట్నా ఎయిర్ పోర్ట్‌లో విమానాన్ని పక్షి ఢీకొట్టిన ఘటనల్లో ఇది రెండోదని తెలిపారు.

# సీఎం విజయ్ సంచలన ప్రకటన..పొంగల్ నుంచి ఉచితంగా గ్యాస్ సిలిండర్లు

**చెన్నై:** తమిళనాడు అసెంబ్లీ వేదికగా మహిళలపై ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ వరాల జల్లు కురిపించారు. ఎన్నికల హామీ మేరకు సోమవారం శాసనసభ సాక్షిగా పలు సంక్షేమ పథకాలను ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా అర్హులైన ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు ఉచిత ఎల్‌పీజీ సిలిండర్లు అందించనున్నట్లు సీఎం విజయ్ ప్రకటించారు. 'అన్నపూర్ణి సూపర్ సిక్స్' పథకం కింద దీనిని అమలు చేయనున్నట్లు సీఎం విజయ్ పేర్కొన్నారు. లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో నగదు నేరుగా జమ అయ్యేలా పథకాన్ని అమలు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ ఉచిత ఎల్‌పీజీ సిలిండర్ల పథకాన్ని వచ్చే ఏడాది పొంగల్ పండుగ నుంచి అమలు చేయనున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. ఈ పథకం కింద సుమారు 1.30 కోట్ల కుటుంబాలకు లబ్ధి చేకూరనుంది. అలాగే రాష్ట్ర ఖజానాపై ఏడాదికి సుమారు రూ.4,000 కోట్ల వ్యయం పడనుంది. మహిళలు, ట్రాన్స్‌జెండర్ల కోసం ఉచిత బస్సు ప్రయాణాన్ని మరింత విస్తరిస్తూ 'వెట్రి పయన తిట్టం' పథకాన్నీ సీఎం విజయ్ ప్రకటించారు. ఈ పథకం ద్వారా ట్రాన్స్‌జెం డర్లకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రకటించడంతో పాటు మహిళల కోసం దీని పరిధిని విస్తరించారు. ఇకపై ఎక్స్‌ప్రెస్, లిమిటెడ్ స్టాప్ సర్వీస్, డీలక్స్ సర్వీసుల బస్సుల్లోనూ మహిళలు, ట్రాన్స్‌జెండర్లు ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పించనున్నారు. ఉచిత




ప్రయాణం పొందేందుకు ఆదాయ పరిమితి, ప్రయాణాల సంఖ్యపై ఎలాంటి నిబంధనలు ఉండవని సీఎం స్పష్టం చేశారు. కాగా, గాంధీ జయంతి రోజైన అక్టోబర్ 2 నుంచి ఈ పథకం అమల్లోకి రానుందని తెలిపారు. అలాగే, అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ మరో సంచలన నిర్ణయం ప్రకటించారు. చెన్నై శివార్లలోని పరందూర్‌లో రెండో విమానాశ్రయం నిర్మించాలన్న ప్రతిపాదనను తమ ప్రభుత్వం విరమించుకుంటున్నట్లు తెలిపారు. విమానాశ్రయాన్ని వ్యతిరేకిస్తూ ఆందోళనలు చేస్తున్న వారికి తన మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. 'పరందూర్ విమానాశ్రయ ప్రాజెక్టును విరమించుకుంటున్నాం. ప్రతిపాదిత విమానాశ్రయానికి వ్యతిరేకంగా పోరాడుతున్న నిరసనకారులకు నేను అండగా ఉంటా' అని విజయ్ పేర్కొన్నారు.

# నా పర్యటనను అడ్డుకోవడం తెలంగాణ ప్రజలను అవమానించడమే : సీఎం రేవంత్ రెడ్డి




**హైదరాబాద్, (రాజధాని వార్తలు):** వికసిత్ భారత్ 2047లో భాగంగా తెలంగాణ రైజింగ్ 2047ను ప్రకటించామని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ...ట్రిలియన్ డాలర్ల ఎకానమీ తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. విదేశీ పెట్టుబడుల ఆకర్షణ ద్వారా తెలంగాణ ఆర్థిక పురోభివృద్ధి దిశగా వెళ్లాలనేదే తమ యోచన అని పేర్కొన్నారు. పెట్టుబడుల సాధన కోసమే విదేశీ పర్యటనకు సంకల్పించామని వివరించారు. అయితే, దురుద్దేశపూర్వకంగా తన అమెరికా పర్యటనను కేంద్రం తిరస్కరించిందని ఆరోపించారు. రాష్ట్రాలకు కేంద్రం సహకరించాలనేదే సమాఖ్య స్ఫూర్తి అని తెలిపారు.

**కేంద్రాన్ని తప్పుదోవ పట్టించారు..**

టీబీజేపీ నేతలు వ్యక్తిగత ఆరోపణలు చేస్తున్నారని సీఎం మండిపడ్డారు. విచక్షణ కోల్పోయి ప్రభుత్వం, తన అధికారిక పర్యటనలపై బీజేపీ నేతలు ఇష్టానుసారం మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు. బీజేపీ నేతలపై ఆరోపణలు చేయదలచుకోలేదని.. ఎందుకంటే వారికి ఆ స్థాయి లేదంటూ వ్యాఖ్యానించారు. పెట్టుబడుల సాధన కోసం గతంలోనూ విదేశీ పర్యటనకు వెళ్లామని వివరించారు. ఢిల్లీలో ఉన్న కొందరు బీజేపీ నేతలు కేంద్రాన్ని తప్పుదోవ పట్టించారని ఆరోపించారు. తన అధికారిక పర్యటనపై కేంద్రానికి అవాస్తవాలు చెప్పారని మండిపడ్డారు.

**విదేశాల్లో పెట్టుబడులను ఆకర్షించాలని సంకల్పించాం..**

'మేము ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళ్తున్నాం. నా పర్యటన పూర్తి వివరాలు కేంద్రానికి ఇచ్చాం. విద్య, క్రీడల్లో విదేశీ పెట్టుబడులను ఆకర్షించాలని సంకల్పించాం. అమెరికా పర్యటనలో ప్రఖ్యాత యూనివర్సిటీలు, పెట్టుబడిదారులను కలుస్తామని కేంద్రానికి చెప్పాం. రాజకీయ కారణాల వల్ల అనుమతి నిరాకరిస్తున్నట్లు కేంద్ర విదేశాంగశాఖ మాకు బదులిచ్చింది. ఇంగ్లండ్ పర్యటనకు అనుమతి ఇచ్చారు.. అమెరికా పర్యటనను ఎందుకు తిరస్కరించారు? గుజరాత్ సీఎంకి అమెరికా, కెనడా పర్యటనలకు అనుమతిచ్చారు. నా పర్యటనను అడ్డుకోవడం తెలంగాణ ప్రజలను అవమానించడమే. తిరస్కరణకు రాజకీయ కారణాలు చెబుతున్నారంటూ ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు.

**నాది చాటుమాటు పర్యటన కాదు..**

మోదీ ఇంకా గుజరాత్ ముఖ్యమంత్రిలానే వ్యవహరిస్తున్నారని.. దేశానికి ప్రధాన మంత్రిగా వ్యవహరించడం లేదని సీఎం విమర్శించారు. గుజరాత్ నేతలు తెలంగాణ అభివృద్ధిని అడ్డుకుంటున్నారని విరుచుకుపడ్డారు. గుజరాత్ ఆధిపత్యానికి ఇదే నిదర్శనమని చెప్పుకొచ్చారు. టీబీజేపీ ఎంపీలు గుజరాత్‌ను సపోర్ట్ చేస్తున్నారా? టీబీజేపీ ఎంపీలకు తెలంగాణ అభివృద్ధి అవసరం లేదా? అని ప్రశ్నించారు. 'నా పర్యటనను అడ్డుకోవడమంటే.. తెలంగాణ అభివృద్ధిని అడ్డుకోవడమే. నా పర్యటనను అడ్డుకోవడం తెలంగాణపై వివక్ష చూపించడమే. నా పర్యటనను అడ్డుకున్నారు.. మా లక్ష్యాలను అడ్డుకోలేరు. నాది చాటుమాటు పర్యటన కాదు.. అధికారిక పర్యటన. విదేశాల్లో ఉండగా స్పందిస్తే.. దేశద్రోహి అనేవారు. అందుకే ఇక్కడికి వచ్చి కేంద్రం వైఖరిపై మాట్లాడుతున్నా. ఏ విదేశీ పర్యటన అయినా భారత ఎంబసీ పర్యవేక్షిస్తుంది. మా పర్యటన వివరాలను వారే కేంద్రానికి తెలియజేస్తారు. ఇందులో రహస్యం ఏముంది' అని ప్రశ్నించారు.

**తెలంగాణ అంటే చిన్నచూపు..**

కేంద్రానికి తెలంగాణ అంటే చులకన, చిన్నచూపు అంటూ రేవంత్ వ్యాఖ్యానించారు. తన పర్యటనను అడ్డుకోవడం పూర్తిగా వివక్షే అని అన్నారు. ఈ అంశాన్ని రాహుల్, ఖర్గే పార్లమెంట్‌లో ప్రస్తావిస్తారని తెలిపారు. విదేశాంగశాఖ అధికారి బీజేపీలో చేరడం మంచి దని హితవు పలికారు. కాంగ్రెస్ సీఎంననే తన పర్యటనను అడ్డుకు న్నారని ఆరోపించారు. మెట్రో సహా చాలా అంశాల్లో కేంద్రం సహకరించట్లేదన్నారు. సబ్ కా సాత్, సబ్ కా వికాస్ అంటే ఇదేనా అని ప్రశ్నించారు. మోదీకి బీజేపీ పాలిత రాష్ట్రాలు తప్ప.. ఇతర ప్రాంతాల అభివృద్ధి అవసరంలేదన్నారు. కేంద్రం వివక్షను సహించేది లేదని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan